నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
మంగళవారం
19-12-2023
పేజీలు7
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం



అణిచివేతకు గురైన వర్గాల గొంతుకే
యువగళం

వైసీపీ నియంతృత్వంపై ప్రజా యుద్ధమే
గాజువాక నియోజక వర్గం అగనంపూడిలో ముగించిన యువగళం
తరలి వచ్చిన టీడీపీ శ్రేణులు...తల్లి, అత్త, భార్యతో కలసి పాదయాత్ర



విశాఖపట్నం, డిసెంబర్ 18, మేజర్న్యూస్ :తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన చారిత్రాత్మక యువగళం పాదయాత్ర గాజువాక నియోజక వర్గం అగనంపూడి వద్ద ముగిసింది. సోమవారం గాజువాక నియోజకవర్గం జీవీఎంసీ వడ్లమూడి జంక్షన్ నుంచి లోకేష్ పాదయాత్ర ప్రారంభమైంది. యువనేత నారా లోకేష్ తల్లి భువనేశ్వరి, అత్త నందమూరి వసుంధరాదేవి, ఇతర కుటుంబసభ్యులు కలసి ఈ పాదయాత్రలో లోకేష్ తో కలసి నడిచారు. లోకేష్‌కి సంఘీభావంగా వేలాదిమంది ప్రజలునాయన వెంట నడిచారు. శివాజీనగర్ వద్ద పైలాన్‌ను లోకేష్ ఆవిష్కరించారు. దీంతో గాజువాక ప్రధాన రహదారి జనసంద్రంగా మారింది. ఏపీ నలుమూలల నుంచి పెద్దఎత్తున టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గాజువాకకు తరలివచ్చారు. 2 కి.మీ.ల మేర భారీ ర్యాలీ కారణంగా గాజువాక ప్రధాన రహదారిపై ట్రాఫిక్ స్తంభించిపోయింది. యువగళం పాదయాత్రలో భాగస్వామ్యం అయిన ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, సిబ్బంది అందరికీ పేరుపేరునా ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ..."నియంతృత్వంపై ప్రజా యుద్ధమే యువగళం పాదయాత్ర అని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వంలో అణిచివేతకు గురైన వర్గాల గొంతుకే ఈ యువగళం అని నినదించారు. ఇది ప్రజాగళమై, ప్రజలే బలమై గత 226 రోజులు, 3132 కి.మీ పాదయాత్ర నిర్విరామంగా కొనసాగిందన్నారు. అసమర్థుడు గద్దెనెక్కి ప్రజాస్వామ్యంపై చేసిన దాడి, వ్యవస్థల విధ్వంసాన్ని కళ్లారా చూశానని ఉద్వేగంగా చెప్పారు. ఈ యాత్ర ద్వారా భవిష్యత్తుపై ఆశలు కోల్పోయిన యువతకు భరోసా ఇచ్చానన్నారు. ప్రజలందరి సహకారంతో యువగళం పాదయాత్రను దిగ్విజయంగా గాజువాక నియోజకవర్గం అగనంపూడి వద్ద ముగిస్తున్నానని, పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీకి కట్టుబడి ఉంటానంటూ హామీనిచ్చారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మీకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటాను" అని నారా లోకేష్ ప్రజల హర్షధ్వానాల మధ్య పేర్కొన్నారు.

ముగిసిన యువగళం చారిత్రాత్మక ఘట్టం...!

గాజువాక శివాజీనగర్ వద్ద యువగళం చారిత్రాత్మక ఘట్టం ముగిసింది. కార్యకర్తల జయ జయధ్వానాల నడుమ పైలాన్ ను యువనేత లోకేష్ ఆవిష్కరించారు. హాజరైన తల్లి నారా భువనేశ్వరి, నందమూరి వసుంధరాదేవి, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, మాజీ అధ్యక్షుడు కిమిడి కళావెంకట్రావు, ఉభయగోదావరి జిల్లాల సమన్వయ కర్త ప్రత్తిపాటి పుల్లారావు, శ్రీ భరత్, మాజీమంత్రులు కొల్లు రవీంద్ర, కొండ్రు మురళి, అమర్ నాథ్ రెడ్డి, టిడి జనార్దన్, టీడీపీ మహిళా అధ్యక్షురాలు వంగలపూడి మిగతా 2లో

గాజువాక లో జనంతో మమేకమైన యువనేత లోకేష్

-శివాజీనగర్ వద్ద ముగింపు పైలాన్ ఆవిష్కరణ

-17 కిలోమీటర్లు పాదయాత్ర లో ప్రజల సమస్యలు విన్న లోకేష్

గాజువాక, మేజర్ న్యూస్ నారా లోకేష్ యువగళం పాదయాత్ర గాజువాక నియోజక వర్గంలో సోమవారం ఉదయం ఉక్కు సీడబ్ల్యూసీ-1 నుంచి ప్రారంభమైంది. హమాలీ వర్కర్స్, ఆటోడ్రైవర్లు, స్థానికులు, లాయర్లు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, మీ సేవ, అగ్రిగోల్డ్ బాధితులు అన్ని వర్గాలను పాదయాత్రలో కలుస్తూ వారి సమస్యలు వింటూ, వినతులు స్వీకరిస్తూ యువగళం-మీ గళం అంటూ సాగింది లోకేష్ పాద యాత్ర, అసంఖ్యాకంగా జనం, కార్యకర్తలు, అభిమానులు తరలిరాగా జనసేన, టీడీపీ నాయకులు కలిసి అడుగులో అడుగేస్తూ చకచకా పాదయాత్ర పారిశ్రామికవాడలో సాగింది. ఉక్కు సీడబ్ల్యూసీ-1 నుంచి లోకేష్ యువగళం

ఆరోగ్యశ్రీలో అతి పెద్ద మైలు రాయి

-రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యం

-1.48 కోట్ల కుటుంబాలకు, 4.25 కోట్ల మందికి లబ్ధి

-కొత్త ఫీచర్లతో ఆరోగ్యశ్రీ ప్రారంభించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి

శ్రీకాకుళం,డిసెంబర్ 18,మేజర్న్యూస్ :"డా. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ" క్రింద చికిత్సల వ్యయ పరిమితిని రూ.25 లక్షలకు పెంచుతూ తీసుకున్న చారిత్రాత్మక కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారు. 4.25 కోట్ల మందికి మెరుగైన స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీతో పాటు లబ్ధిదారులకు దిక్సూచిలా పనిచేసే ఆరోగ్య శ్రీ యాప్ ను ప్రతి ఒక్కరి సెల్ ఫోన్ లో డౌన్ లోడ్ చేయించే కార్యక్రమం.. అలాగే ఉచితంగా వైద్యం ఎలా చేయించుకోవాలి.. ఎక్కడకు వెళ్లాలి.. ఆరోగ్యశ్రీ సేవలు ఎలా పొందాలి.. ఎవరిని అడగాలి అనే సందేహాలన్నింటిని వివరంగా ప్రతి ఇంటిలోనూ వివరించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి తన క్యాంపు కార్యాలయం నుండి సోమవారం ఉదయం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి నుండి కొత్త ఫీచర్లతో కూడిన ఆరోగ్యశ్రీ కార్డులు ఇంటింటికీ పంపిణీతో పాటు ప్రతి ఇంటిలో కనీసం ఒక్కరికి ఆరోగ్యశ్రీ యాప్ డౌన్లోడ్ అయ్యేలా ఏఎన్ఎంలు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, ఆశా వర్కర్లు, వాలంటీర్లు, మహిళా పోలీసులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు పని చేస్తారని తద్వారా 1.48 కోట్ల కుటుంబాలకు, 4.25 కోట్ల మంది లబ్ధిదారులకు ఆరోగ్యశ్రీ సేవలపై విస్తృతంగా పూర్తి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.

కొత్త ఫీచర్లతో మెరుగైన ఆరోగ్యశ్రీ కార్డులు..

ప్రతి కార్డులో క్యూఆర్ కోడ్, లబ్దిదారుని ఫొటో, కుటుంబ మిగతా 2లో

మోడీ పాలనలో దేశం సమగ్ర అభివృద్ధి

కేంద్ర సహకారంతోనే రాష్ట్రాల సంపూర్ణ ప్రగతి సాధ్యం

ఏపీలో జగనన్న ఉయ్యాల జంపాల రోడ్ల దుస్థితి..

రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆక్షేపణ..

పార్వతీపురం,డిసెంబర్18,మేజర్న్యూస్:ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో దేశం అభివృద్ధి పదాన పయనిస్తూ వికసిత్ భారత్ గా రూపుదిద్దుకుంటుందని అన్ని వర్గాల ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ఆయా రాష్ట్రాలకు దిశా నిర్దేశం చేస్తూ నిధులను కేటాయిస్తూ పారదర్శక పాలనను అందిస్తుందని అయితే దురదృష్టవశాత్తు ఆంధ్రప్రదేశ్ పాలకులు కేంద్రం నుండి వచ్చిన నిధులను ఇతరత్రా బదిలీలు చేస్తూ పథకాలను నీరు కారుస్తున్నారని అలాగే నిధులు కేంద్రాలను అయితే పథకాల పేర్లు సీఎం జగన్ మోహన్ రెడ్డి తన కుటుంబాల పేర్లకు అనుసంధాయించి ప్రజలను మభ్యపెడుతున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి విచారం వ్యక్తం చేశారు.దేశంలో ఏ రాష్ట్రంలో లేని లిక్కర్ ఇసుక మాఫియాలు ఏపీలో రాజ్యమేలుతున్నాయని కల్తీ మద్యముల తో ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నారని ఇబ్బడి ముబ్బడిగా రేట్లు పెంచి పేదల ను ఆర్థికంగా దోచుకుంటున్నారని ఆరోపించారు.సోమవారం రాష్ట్ర పర్యటనలో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లాలో ఆమె పర్యటించి కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు అందుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాలను దగ్గరుండి పరిశీలించారు. ఈ సందర్భంగా పార్వతీపురం మండలం హెడ్ ఆఫీస్ ల ప్రాంతంలో నిర్మాణము నిలిచిపోయిన టిడ్ కో ఇళ్ల పరిస్థితిని చూసి చలించి పోయారు.2018 లో పనులు ప్రారంభమై 2020 నాటికి లబ్ధిదారులకు అందించాల్సి ఉండగా సీఎం జగన్ ఉద్దేశపూర్వకంగా నిర్మాణాలపై నిర్లక్ష్యం వహించి నేటికీ పూర్తి చేయలేదని ఆరోపించారు. లబ్ధిదారిన వాటా కింద పైసలు వసూలు చేసి కేవలం రాజకీయ కారణాల నేపథ్యంలో వాటిని నిర్లక్ష్యం చేయడం రాష్ట్ర ప్రజలను మోసం చేయడమేనని ఆక్షేపించారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో పనులను చేపట్టి రాష్ట్ర ప్రభుత్వం బాకా ఊదుకుంటుంది తప్ప అభివృద్ధి దిశగా చేసిందేమీ లేదని అన్నారు.రాష్ట్ర ప్రజలతో సీఎం జగన్ ఆడుకుంటున్నారు... ఇటీవల కొత్తగా సీఎం మిగతా 2లో

ఎలక్షన్ సమాచారంతో
సిద్ధంగా ఉండండి

-రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేశ్ కుమార్ మీనా.

విశాఖపట్నం, డిసెంబర్ 18, మేజర్న్యూస్:ఈ నెల 22, 23 తేదీల్లో కేంద్ర ఎన్నికల సంఘం ప్రతినిధుల బృందం ఆంధ్రప్రదేశ్లో పర్యటించనుందని, విజయవాడలో జరిగే ఈ సమావేశానికి సంబంధించి ఎలక్షన్ సమాచారంతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేశ్ కుమార్ మీనా జిల్లా కలెక్టర్లు, పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం ఆయన కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్రంలో నిర్వహించు సమావేశానికి సంబంధించిన వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల సన్నద్ధత సమావేశం నిర్వహించారు.కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ డా ఏ మల్లికార్జున జాయింట్ కలెక్టర్ కే ఎస్ విశ్వనాథన్ తో కలిసి హాజరయ్యారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేశ్ కుమార్ మీనా మాట్లాడుతూ ఈ నెల 22, 23 తేదీల్లో కేంద్ర ఎన్నికల సంఘం ప్రతినిధుల బృందం విజయవాడలో జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలకు సంబంధించిన ఓటర్ల జాబితాతో పాటు ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లు, సున్నితమైన పోలింగ్ కేంద్రాలు వంటి విషయాలపై సమీక్ష మిగతా 2లో

'గ్రేటర్' సభ్యుడి అండతో..
66వ వార్డు అక్రమ నిర్మాణాల జోరు!

పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు

2024 ఎలక్షన్‌లో
చోడవరంలో కరణం ధర్మశ్రీ వన్స్ మోర్

చోడవరం నియోజకవర్గానికి ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఆదర్శంగా నిలిచారు

గతంలో పదేళ్లు లో చెయ్యలేని పనులు ధర్మ శ్రీ చేసి చూపించారు

ఈ 4 ఏళ్లలో ఎన్నో అభివృద్ధి పనులు పూర్తి చేసిన ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ

బుచ్చయ్యపేట, డిసెంబర్ 18, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ చోడవరం నియోజకవర్గానికి 2019లో ఎమ్మెల్యే గా ఎన్నికైన తర్వాత నియోజకవర్గంలో పాదయాత్ర చేసి ప్రజలు తాలూక సమస్యలు తెలుసుకొని పరిష్కారం చేశారు. అలాగే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరించారు. ప్రతి గ్రామానికి సచివాలయం ద్వారా 20 లక్షల రూపాయలు కేటాయించి ఆ గ్రామంలో ఎటువంటి సమస్యలు లేకుండా తక్షణమే పరిష్కరించే విధంగా కృషి చేశారు. అదేవిధంగా ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించి ఆయా గ్రామాలలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారు. నియోజకవర్గంలో గోవాడ షుగర్ ఫ్యాక్టరీ కి 80 కోట్లు గ్రాంట్ రూపంలో సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిధులు మంజూరు చేశారు. గంగవరం నుంచి మిగతా 2లో

ఆరోగ్యశ్రీ అవగాహనా
కార్యక్రమం ప్రారంభం

పరిమితి రూ.25లక్షలకు పెంపు

ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులు పంపిణీ

జిల్లాలో 7.5 లక్షల కుటుంబాలకు లబ్ది : జెడ్పి చైర్మన్

విజయనగరం బ్యూరో, డిసెంబరు 18 మేజర్ న్యూస్: ఆరోగ్యశ్రీ మెగా అవగాహనా కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి ప్రారంభించారు. తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయం నుంచి రాష్ట్రవ్యాప్తంగా లైవ్ స్ట్రీమింగ్ ద్వారా సోమవారం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5లక్షల నుంచి రూ.25లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా ఆరోగ్యశ్రీ నూతన స్మార్ట్ కార్డుల పంపిణీని ప్రారంభించారు. దీనివల్ల జిల్లాలోని సుమారు 7.5లక్షల కుటుంబాలకు లబ్ది చేకూరనుంది. ఈ నాలుగున్నర ఏళ్లలో ఒక్క విజయనగరం జిల్లాలోనే ఆరోగ్యశ్రీ పథకం క్రింద సుమారు 2లక్షలా 49 వేల మందికి చికిత్సను అందించడానికి రూ.470కోట్లను ఖర్చు చేశారు. అలాగే ఆరోగ్య ఆసరా మిగతా 2లో

అణిచివేతకు గురైన వర్గాల గొంతుకే యువగళం

(మొదటి పేజీ తరువాయి)

అనిత, ఎమ్మెల్యేలు గణబాబు, వెలగపూడి రామకృష్ణ బాబు, గొట్టిపాటి రవికుమార్, డోలా బాల వీరాంజనేయస్వామి, ఏలూరి సాంబశివరావు, గాజువాక ఇన్ చార్జి పల్లా శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే కొండబాబు, జ్యోతుల నవీన్, తదితరులు పాల్గొన్నారు. కార్యకర్తల నినాదాలు, బాణాసంచా మోతలతో పైలాన్ ఆవిష్కరణ ప్రాంతం దద్దరిల్లింది. జై తెలుగుదేశం, జయహో లోకేష్ నినాదాలతో దద్దరిల్లిన పైలాన్ ఆవిష్కరణ ప్రదేశం యువనేతపై అభిమానులు పూలవర్షం కురిపించారు. గతంలో పార్టీ అధినేత చంద్రబాబునాయుడు వస్తున్న మీకోసం పాదయాత్ర ముగించిన ప్రదేశంలోనే యువగళం పాదయాత్ర ముగింపు జరుగడం విశేషంగా చెప్పుకుంటున్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి పెద్దఎత్తున తరలివచ్చిన టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో దాదాపు 2 కి.మీ.ల భారీ ర్యాలీ కారణంగా గాజువాక ప్రధాన రహదారి ట్రాఫిక్ జామ్‌తో కిక్కిరిసిపోయింది.

బిల్డప్ బాబాయ్ కబుర్లొద్దు... ముందు రోడ్లు వెయ్యి జగన్!

ఇది రాష్ట్రంలోని మారుమూల ఏజన్సీ ప్రాంతంలోని పాడుబడ్డ రహదారి కాదు. అక్షరాలా గ్రేటర్ విశాఖ పరిధిలో నిత్యం ట్రాఫిక్ తో రద్దీగా ఉండే స్టీల్ ప్లాంట్ సమీపంలోని గాజువాక కణితిరోడ్డు. ప్రజల నుంచి పన్నుమీద పన్నుతో కోట్లాదిరూపాయలు దోచుకుంటున్న సైకో ప్రభుత్వం విశాఖలాంటి మెట్రోపాలిటన్ నగరాల్లో రోడ్ల మరమ్మతులు కూడా చేయకుండా గాలికొదిలేసింది. విశాఖ మహానగర రోడ్లపై తట్టమట్టి పోయడం చేతగాని దద్దమ్మ ముఖ్యమంత్రి... రాజధాని చేసేస్తానంటూ బిల్డప్ బాబాయ్ కబుర్లు చెబుతున్నాడు. 10 కి.మీ.ల దూరానికి హెలీకాప్టర్ లో వెళ్లే ఈ రిచెస్ట్ సిఎంకి నగర ప్రజల ట్రాఫిక్ కష్టాలు తెలుస్తాయా ఆలోచించండి విశాఖ ప్రజలారా...అంటూ లోకేష్ అన్నారు.

ఎలక్షన్ సమాచారంతో సిద్ధంగా ఉండండి

(మొదటి పేజీ తరువాయి)

జరుపనున్నారను ఆయన అన్నారు. ఎలక్ట్రోరల్ రోల్, జెండర్, ఈపి రేషియో, అనమెలీస్, రాజకీయ పార్టీల ఫిర్యాదులు, ఎపిక్ కార్డ్స్ జారీ, పంపిణీ, పోలింగ్ కేంద్రాల సమాచారం, మానవ వనరుల లభ్యత, లాజిస్టిక్స్ అవసరాలు, ఈవిఎంల పంపిణీ, సేకరణ కేంద్రాలు, పోలింగ్ శిక్షణ, సమస్యాత్మక కేంద్రాల గుర్తింపు, మ్యాపింగ్ తదితర అంశాలకు సంబంధించిన కేంద్ర ఎన్నికల సంఘం కోరిన సమాచారం తో సమావేశానికి అందరూ సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో డి.ఆర్.ఓ కె.మోహన్ కుమార్, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, భాస్కర్ రెడ్డి, ఎస్డీసీలు, ఎలక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విశాఖపట్నం జిల్లా టెన్ని కోయిట్ నూతన కార్యవర్గం ఎన్నిక

పరవాడ, డిసెంబర్ 18,మేజర్ న్యూస్‌జిల్లా టెన్ని కోయిట్ నూతన కార్యవర్గం ఎన్నిక హైస్కూల్ లంకెలపాలెం లో సోమవారము జరిగింది.ఈ కార్యక్రమమునకు అధ్యక్షులుగా రౌతు నాగేశ్వరరావు వ్యవహరించారు. ఎన్నిక పర్యవేక్షకులుగా ది ఒలింపిక అసోసియేషన్ విశాఖపట్నం నుండి సిహెచ్ నాగేశ్వరరావు గారు పాల్గొన్నారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యవేక్షకుడిగా సత్యనారాయణ పాల్గొని ఎన్నికలు నిర్వహించగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .జిల్లా అధ్యక్షులుగా రౌతు శ్రీనివాస్, జీవీఎంసీ కార్పొరేటర్, కార్యనిర్వాహక అధ్యక్షులుగా కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్, సర్పంచ్, ఆనందపురం, ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా గెంజి కనకారావు, కార్యనిర్వాహ కార్యదర్శిగా జి రాజు, కోశాధికారిగా కెఎం నాయుడు లను ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షులుగా రౌతు నాగేశ్వరరావు, మోటూరి వెంకట నాగేశ్వరరావు, దాడి బాలకృష్ణ, మల్ల (మహేష్,) మహాలక్ష్మి నాయుడు, సంయుక్త కార్యదర్శిలుగా శ్రీమతి కే నారాయణమ్మ, ఏ రెహమాన్, ఏ నాగరాజు పాలకవర్గ సభ్యులుగా జి మణికంఠ వరప్రసాద్, ఎస్ పల్లవి శ్వేతాశ్రీ, ఏ సతీష్ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఎన్నిక తదనంతరం జిల్లా స్ట్రీ పురుషల జట్లు మరియు సబ్ జూనియర్ బాలబాలికల జట్లు ఎంపిక చేయడం జరిగింది అని రాష్ట్ర టెన్నికోయిట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కే ఎన్ వి సత్యనారాయణ తెలియజేశారు.

గాజువాక లో జనంతో మమేకమైన యువనేత లోకేష్

(మొదటి పేజీ తరువాయి)

పాదయాత్ర ప్రారంభమైంది. పాదయాత్ర ప్రారంభానికి ముందు నారా భువనేశ్వరి, నారా లోకేష్లు పార్టీ నాయకులతో కొద్ది సేపు మాట్లాడారు, లోకేష్ వెంట జనసేన నేత కోన తాతారావు, టీడీపీ నాయకులు పల్లా శ్రీనివాసరావు, గంటా రవితేజతో పాటు టీడీపీ నాయకులు పాదయాత్రలో కలిసి నడిచారు. పాదయాత్ర నెహ్రూ పార్కు తెలుగుతల్లి విగ్రహం, వై జంక్షన్, గంగవరం పోర్ట్, చినగంట్యాడ, జగ్గు జంక్షన్, వడ్లపూడి మీదుగా సాగింది. యువగళం పాదయాత్రను కూర్మన్నపాలెం సమీపంలోని శివాజీ నగర్లోని పైలాన్ వద్ద ముగిస్తారు. ఇందుకోసం మరొక పైలాన్ నిర్మించారు. ఈ పైలాన్ను నారా లోకేష్ ఆవిష్కరించనున్నారు. పాదయాత్ర సందర్భంగా నారా లోకేష్కు వందలాది వినతులు అందుతున్నాయి. ముఖ్యంగా ఉక్కు (ప్రైవేటీకరణను అడ్డుకోవాలని, ఉక్కుకు సొంత గనులు కేటాయించేందుకు కృషి చేయాలని వినతులు అందజేశారు. అలాగే ఉక్కు నిర్వాసితులు వేలాది మంది ఉపాధి లేకుండా మిగిలి ఉన్నారని వారికి ఉపాధి కల్పించేందుకు కృషి చేయాలని కోరారు. గంగవరం పోర్ట్ నిర్వాసిత ఉద్యోగులు వేతనాలుగురించి లోకేష్కు మొరపెట్టుకుంటూ వినతి పత్రాలు సమర్పించారు. లోకేష్ పాదయాత్రలో న్యాయవాదులు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, అగ్రిగోల్డ్ బాధితులు తమ సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. లోకేష్ పాదయాత్రకు అధిక సంఖ్యలో జనం హాజరయ్యారు. జనసేన కార్యకర్తలు, నాయకులు పాల్గొనడంతో పాదయాత్ర ఉత్సాహంగా ఉరకలేస్తూ సాగింది. అయితే లోకేష్ కరచాలనానికి యత్నించిన అనేక మందికి సెక్యూరిటీ, రోప్ పార్టీలు అడ్డంగా నిలవరించడంతో ఆ అవకాశం లభించలేదు

మోడీ పాలనలో దేశం సమగ్ర అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

జగన్ ఆడుకుందాం ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టిన విషయం తెలిసిందేనని అయితే దాని సంగతి అలా ఉంచితే రాష్ట్ర ప్రజలతో సీఎం జగన్ ఆడుకుంటున్నారని రోడ్లు మంచినీటి సౌకర్యం కనీస స్థాయిలో కల్పించలేక ప్రజల జీవన విధానంతో ఆడుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రోడ్ల పరిస్థితి జగనన్న ఉయ్యాల జంపాల అన్న మాదిరి ఉన్నాయని ఆక్షేపించారు.

బిజెపి ప్రజల పక్షపాతి పార్టీ...

బిజెపి అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి పదాన్ని నడిపించే పార్టీ అని రాజకీయాలకు అతీతంగా పేదల సంపన్నత్తేజంగా ముందుకు వెళుతుందని నేడు రాష్ట్రాలలో అమలవుతున్న అన్ని పథకాలు 90 శాతం కేంద్ర ప్రభుత్వం నిధులతోనే ముందుకు వెళ్తున్నాయని అయితే రాష్ట్ర ప్రభుత్వం దాన్ని మరుగున పెట్టి తమ పథకాలుగా ప్రచారం చేసుకోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. సంస్థగతంగా పార్టీని బలోపేతం చేయడానికి జిల్లా పర్యటనలు చేపడుతున్నట్లు పర్యటనల్లో ప్రజల సమస్యలు అవసరాలను తెలుసుకొని పరిష్కారానికి పార్టీ పరంగా ముందుకు వెళ్తామని అన్నారు. పంచాయతీ నిధులు దారిమలుతున్నాయని ఏపీ అభివృద్ధి మూలకు చేరిందని కేవలం సీఎం జగన్ నిర్వాకం వల్లే ఈ పరిస్థితి దాపురించిందని ఆరోపించారు. పలు కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటు బెయిల్ పై ఉన్న రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి పై సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ నాకు లేఖ రాసినట్లు ఒక ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. కార్యకర్తల మనోభావాలను పరిగణనలోకి తీసుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని సార్వత్రిక ఎన్నికల సమీపిస్తున్న వేళ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ దశ దిశలు వ్యాప్తి చెంది ఎన్నికలకు సన్నద్ధం కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు అన్ని వేళల్లో పార్టీ అండగా ఉంటుందని మనోధర్యం కోల్పోకుండా బిజెపి గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అధ్యక్షురాలు పర్యటనలో బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు మాజీ ఎంపీ కొత్తపల్లి గీత, మాజీ ఎమ్మెల్యే ఎస్పీ మోర్చా నాయకులు నిమ్మక జయరాజు, సురగాల ఉమామహేశ్వరరావు, జిల్లా స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీలో అతి పెద్ద మైలు రాయి

(మొదటి పేజీ తరువాయి)

యజమాని పేరు, ఫోన్ నెంబర్, కుటుంబ సభ్యుల వివరాలు, ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులో పొందుపరిచిన లబ్ధిదారుని ఆరోగ్య వివరాలు ఉంటాయన్నారు. ఆరోగ్యశ్రీ కార్డులో పొందుపరిచిన క్యూఆర్ కోడ్ తో లాగిన్ అవ్వడం ద్వారా రోగి చేయించుకొనే వ్యాధి నిర్ధారణ పరీక్షలు, తీసుకుంటున్న వైద్యం, చికిత్సలు, డాక్టరు సిఫార్సులు, సమీపంలోని ఆసుపత్రులు, ఆ ఆసుపత్రులకు చేరేందుకు గూగుల్ మాప్స్ ద్వారా అనుసంధానించబడిన మార్గాలు, ఆరోగ్య మిత్ర కాంటాక్ట్ నెంబర్లు తెలుసుకునే వెసులుబాటు.. తద్వారా రోగి ఆరోగ్య పరిస్థితులపై డాక్టర్లకు, సిబ్బందికి పూర్తి అవగాహన.. మెరుగైన ఉచిత వైద్యం అందించేందుకు మార్గం సులభతరమవుతుందని చెప్పారు.వైఎస్సార్ ఆరోగ్య ఆసరా దేశంలో ఎక్కడాలేని విధంగా ఆరోగ్యశ్రీలో చికిత్స తీసుకున్న రోగి పూర్తిగా కోలుకొని తిరిగి పనుల్లోకి వెళ్లే వరకు వారి జీవనోపాధికి ఎలాంటి లోటు లేకుండా రోజుకు రూ.225ల చొప్పున నెలకు రూ. 5,000, రెండు నెలలైతే రూ.10,000లు అలా ఎన్నిరోజులైనా డాక్టర్ల సూచన మేరకు ఆరోగ్య ఆసరా అందిస్తూ దేశానికే ఆదర్శంగా తమ ప్రభుత్వం నిలిచిందని.. ఇప్పటి వరకు 25,27,870 మందికి డా? వైఎస్సార్ ఆరోగ్యశ్రీ", "వైఎస్సార్ ఆరోగ్య ఆసరా" కింద ఏడాదికి రూ.4,100 కోట్లకు పైగా జగనన్న ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. క్యాన్సర్ లాంటి ప్రాణాంతకమైన వ్యాధులకు ఎలాంటి పరిమితులు లేకుండా నాలుగున్నర సంవత్సరాల కాలంలో వీటి మీద రూ. 1,897 కోట్లు వ్యయం చేయడంతో పాటు వైద్యం కోసం ఏ పేదవాడు అప్పులు పాలు కాకూడదనే వైద్య రంగంలో సంస్కరణలపై ఈ 55 నెలల్లో జగనన్న ప్రభుత్వం చేసిన, చేస్తున్న మొత్తం వ్యయం దాదాపు రూ.32,279 కోట్లని సగర్వంగా తెలియజేస్తున్నట్టు చెప్పారు.జిల్లా స్థాయి కార్యక్రమంలో కలెక్టరెట్ వీడియో కాన్ఫరెన్స్ హలు నుంచి శాసన సభాపతి తమ్మినేని సీతారాం, జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, ఎమ్మెల్యేలు ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి, జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బి.మీనాక్షి, సచివాలయాల నోడల్ అధికారి వాసుదేవరావు, ఆరోగ్య శ్రీ సమన్వయ కర్త పి.ప్రకాశ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. అనంతరం పలువురికి ఆరోగ్య శ్రీ స్మార్ట్ కార్డులను అందజేశారు.

.....3

2024 ఎలక్షన్‌లో చోడవరంలో కరణం ధర్మశ్రీ వన్స్ మోర్



(మొదటి పేజీ తరువాయి)

రోలుగుంట వరకు బి.యన్ రోడ్డుకి 120 కోట్లు మంజూరు చేయించారు. ఆ రోడ్డు పనులు కాంట్రాక్టర్ ఆలస్యం వల్ల పూర్తి కాలేదు ప్రస్తుతం 80 శాతం పూర్తి అయినా పనులు. 32 కోట్లతో బంగారుమెట్ట నుంచి కసింకోట రోడ్డు పూర్తి చేసుకున్నారు. 9 కోట్లతో రాజాం నుంచి తట్టుబందు రోడ్డు పనులు పూర్తి చేసి ప్రారంభించారు. ఐదు కోట్లతో కే.నాయుడుపాలెం నుంచి బుచ్చంపేట వరకు తారు రోడ్డు నిధులు మంజూరు చేయించి ప్రస్తుతం పనులు జరుగుతున్నాయి. కోటి నలభై లక్షలతో వడ్డాది నుంచి గౌరీపట్నం వెళ్లే రోడ్డు పూర్తి చేసి ప్రారంభించారు. గోవాడ నుంచి భోగాపురం రోడ్డుకి 70 లక్షలు నిధులు మంజూరు చేయించి పనులు చేస్తున్నారు. చోడవరం, జుత్తాడా, సింహాద్రిపురం, నుంచి గజపతినగరం వరకు 98 లక్షలతో రోడ్డు వేయించడం జరిగింది. అదనంగా 12.50 కోట్లతో రావికవంతం జంక్షన్, మేడివాడ జంక్షన్, చోడవరం వెంకన్నపాలెం మధ్యలో కలవట్లు కి నిధులు మంజూరు చేయించారు. 20 కోట్లతో పిఆర్ గ్రాండ్ నుంచి బుచ్చయ్యపేట మండలంలో అయితంపూడి రోడ్డు, పెదమదిన నుంచి గుణంపూడి వరకు రోడ్డు, రావికమతం మండలంలో మరివలస రోడ్డు, గుడివాడ రోడ్డు, చోడవరం నుంచి పి ఎస్ పేట రోడ్డు, చోడవరం నుంచి లక్ష్మీపురం రోడ్డు ఈ రోడ్లన్నీ ప్రస్తుతం పనులు జరుగుతున్నాయి. అదేవిధంగా కేంద్రమంత్రి నితిన్ గట్కారి ని ఏడుసార్లు కలిసి నియోజకవర్గానికి ఎన్నో నిధులు మంజూరు చేయించారు. గరవరం బ్రిడ్జి కూడా గత ప్రభుత్వాలు పూర్తి చేయకపోవడంతో 2019లో నుంచి నేను ఎమ్మెల్యే అయ్యాక 15 కోట్లతో పూర్తి చేసి ప్రారంభించామని తెలిపారు. నియోజకవర్గంలో 140 దేవాలయ నిర్మాణాల కోసం ఒక్కొక్క దేవాలయానికి 10 లక్షల రూపాయలు మంజూరు చేయించారు. నియోజకవర్గంలో 86 సచివాలయాలు పరిధిలో గల సచివాలయ భవనాలు, ఆర్బీకే కేంద్రాలు, హెల్త్ సెంటర్లో నిర్మాణం కోసం 86 కోట్లు తో సుమారు 50 సచివాలయాలు పరిధిలోని ఈ భవనాలన్నీ ప్రారంభం కూడా చేశారు. అదేవిధంగా నియోజకవర్గ పరిధిలో అన్ని స్కూళ్లు మరియు హాస్పటలను నాడు నేడు ద్వారా సుమారు 150 కోట్లు నిధులతో ఆధునికరణ చేశారు. నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో ఒక మంచి నాయకత్వాన్ని బలపరిచి వాళ్ల ద్వారా ఆ గాయ గ్రామాలను ఎంతో అభివృద్ధి చేశానని తెలిపారు. ఒక్క చోడవరం మండలం మే కాకుండా నియోజకవర్గంలో బుచ్చయ్యపేట, రావికమతం, రోలుగుంట మండలాల్లో సుమారు వెయ్యి కోట్లతో అభివృద్ధి పనులు చేయించారు. రాష్ట్రంలో మంత్రులుగా ఉన్న ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాలకు చేయలేని వారిని పనులు ఎమ్మెల్యేగా కరణం ధర్మశ్రీ చోడవరం నిధులు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కేటాయింపు చేయించి పనులు పూర్తి చేయించారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జగనన్న ఆరోగ్య సురక్ష ప్రతి కార్యక్రమంలో పాల్గొని నియోజకవర్గ ప్రజల ఆరోగ్యం శ్రేయస్సు కోసం ఎంతో కృషి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతి గ్రామం వెళ్లి రోగులు తాలూకా కష్టనష్టాలు తెలుసుకొని మరింతగా సీరియస్ గా ఉన్న వాళ్లకి ఆరోగ్యశ్రీ కి రిఫర్ చేసి మెరుగైన వైద్యం అందించేలా కృషి చేశారు. ఈ నాలుగున్నర ఏళ్లలో ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులతో మంచి పేరు ప్రత్యేకతలు సాధించుకున్న రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అని నియోజకవర్గం ప్రజలు ఎంతో గొప్పగా చెప్పుకుంటున్నారు. మళ్లీ 2024 లోని కరణం ధర్మశ్రీ నే ఎమ్మెల్యేగా గెలిపించుకుంటాం అని ఎంతో ఉత్సాహంగా నియోజకవర్గ కార్యకర్తలు ధైర్యంగా ఉన్నారు. ఇది మొన్న వడ్డాది లో జరిగిన సామాజిక సాధికార బస్సు యాత్రలో కార్యకర్తల తాలూకా ఉత్సాహం చూస్తే తెలిసింది. అనకాపల్లి జిల్లాలో అన్ని నియోజకవర్గాలలో కన్నా చోడవరం నియోజకవర్గం వైసీపీకి మంచి పట్టున్న నియోజకవర్గంగా ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ తీర్చిదిద్దారు అని నియోజకవర్గ కార్యకర్తలు తెలిపారు. అలాగే జిల్లాలో ఏ నియోజకవర్గంలో ఏ మండలంలో లేని విధంగా ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఎక్కువ సర్పంచుల ను, ఎంపీటీసీ లను గెలిపించి వాళ్ళని ఉన్నత స్థానంలో కూర్చోబెట్టారు. అలాగే వాళ్ల గ్రామాలకు ఇటువంటి నిధులు కావాలన్నా వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయించి ఆయా గ్రామాల తాలూకా అభివృద్ధికి కృషి చేశారు. పదేళ్లుగా ఉన్న ఎమ్మెల్యే చేయలేని పనులన్నీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ చేసి చూపించారు. ఎ గ్రామం వెళ్ళినా ఏ మండల కేంద్రం చూసినా ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ తాలూక ప్రతిభ ఎంతో అద్భుతంగా కనిపిస్తుందని ప్రజలు చెప్పుకుంటున్నారు. మళ్లీ 2024 ఎలక్షన్ లో చోడవరం నియోజకవర్గానికి ఎమ్మెల్యే గా కరణం ధర్మశ్రీ నే గెలిపించుకుంటాం అని నియోజకవర్గ ప్రజలు మరియు కార్యకర్తలు ఎంతో ఉత్సాహంగా ఉన్నారు. అలాగే ఫస్ట్ స్టెప్ సొల్యూషన్స్ కంపెనీ నిర్వహించిన సర్వేలో కూడా ధర్మ శ్రీ కె ప్రజలు మొగ్గు చూపారు. ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ కి వస్తున్న ఆదరణ చూసి ప్రతిపక్షాలు నియోజకవర్గంలో రోజుకు ఒక విన్యాసం చేస్తున్నారు. నియోజకవర్గ ప్రతిపక్ష నాయకులు ఏ గ్రామం వెళ్లి చూసినా అక్కడ అభివృద్ధి తేట తెల్లగా కనిపించడంతో ఏం మాట్లాడాలో తెలియని పరిస్థితిలో ఉన్నారు. ఫైనల్ గా 2024 లో చోడవరం నియోజకవర్గానికి వన్స్ మోర్ కరణం ధర్మశ్రీ అంటూ కార్యకర్తలు అందరూ ఫుల్ జోష్ లో ఉన్నారు.

చలన చిత్ర పరిశ్రమ కార్మికులకు గుర్తింపు కార్డులు

విశాఖపట్నం డిసెంబర్ 18:-చలన చిత్ర మరియు టీవీ పరిశ్రమ కార్మికులకు గుర్తింపు కార్డులు ఎంతో అవసరమని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. సోమవారం ఆమె ద్వారకానగర్ బివికే కాలేజీ ఎదురుగా ఉన్న గ్రంధాలయ%శీ%లో ఆంధ్రప్రదేశ్ ఫిలిం ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో కొంతమందిని నటీనటులకు సినిమా ఇండస్ట్రీ లో పనిచేసే యూనియన్ సినిమాలో పనిచేసే ప్రతి కార్మికులకి ఇండస్ట్రీ ఆంధ్రప్రదేశ్ చలనచిత్ర పరిశ్రమ కార్మికుల ఐక్యత ఉండాలని ఇందులో 24 ఫిలిం క్రాఫ్ట్ ఇండస్ట్రీ సంఘాలకు గుర్తింపు కార్డులు అందించారు.ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విశాఖలో చలన చిత్ర పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. విశాఖ నగరంలో చలన చిత్ర పరిశ్రమ ఏర్పాటు చేస్తే ఎంతో మంది కార్మికులకు ఉపాధి కలుగుతుందన్నారు. చలనచిత్ర పరిశ్రమంలో పనిచేసే కార్మికులకు ఇప్పుడు అందించే గుర్తింపు కార్డుల వలన ప్రభుత్వము అందించే సంక్షేమ పథకాలకు అర్హులవుతారని తెలిపారు. చలన చిత్ర పరిశ్రమ కార్మికులు దినసరి వేతనంపై పని చేయడం జరుగుతుందని తెలిపారుఈ కార్యమానికి ప్రముఖ నటులు మరియు దర్శకులు రేలంగి నరసింహ రావు, ఆంధ్రప్రదేశ్ ఫిలిం ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ వారి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ అవగాహనా కార్యక్రమం ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

పథకాన్ని సుమారు లక్షా, 9వేల మందికి వర్తింపజేసి, దాదాపు రూ.59.60 కోట్ల రూపాయలను ఖర్చు చేశారు. మంగళవారం నుంచీ జిల్లా వ్యాప్తంగా ఆరోగ్యశ్రీ అవగాహనా కార్యక్రమం, లాంఛనంగా నియోజక వర్గానికి ఐదు గ్రామాల్లో స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం ప్రారంభమవుతుంది. ఈ సందర్భంగా ఎఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలు, వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి ఆరోగ్యశ్రీ పథకం గురించి వివరిస్తారు. ఆరోగ్యశ్రీ, దిశ యాప్‌లను డౌన్‌లోడ్ చేయిస్తారు. అలాగే జనవరి 1 నుంచి జగనన్నఆరోగ్య సురక్ష ఫేజ్-2 ప్రారంభమవుతుందని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈ కార్యక్రమం అనంతరం జెడ్‌పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్‌పి దీపికా పాటిల్, ఎంఎల్‌సి డాక్టర్ పి.సురేష్‌బాబు, ఎంఎల్‌ఏ బడ్డుకొండ అప్పలనాయుడు ఆరోగ్యశ్రీ లబ్దిదారులకు నూతన కార్డులను పంపిణీ చేశారు. ఆరోగ్యశ్రీకి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ ఎస్.భాస్కరరావు, ఆరోగ్యశ్రీ జిల్లా సమన్వయకర్త డాక్టర్ యు.అప్పలరాజు, డిసిహెచ్‌ఎస్ డాక్టర్ గౌరీశంకర్, డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్ కెవి సూర్యనారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ కుటుంబం ఆరోగ్యంగా ఉండాలి

జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు రాష్ట్రంలోని ప్రతీ కుటుంబం ఆరోగ్యంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి లక్ష్యమని జిల్లాపరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా జిల్లాలో సుమారు 7.5లక్షల కుటుంబాలకు లబ్ది చేకూరుతోందని చెప్పారు. సామాన్య, పేద కుటుంబాల్లో ఎవరికైనా అనారోగ్యం సంభవిస్తే, ఆయా కుటుంబాలు ఆర్థికంగా చితికిపోకుండా ఆరోగ్యశ్రీ పథకం ఆదుకుంటోందని అన్నారు. ఆరోగ్యశ్రీ పరిమితి రూ.5లక్షల నుంచి ఏకంగా రూ.25 లక్షలకు పెంచడం ముఖ్యమంత్రి మానవత్వానికి, ప్రజల ఆరోగ్య పరిరక్షణ పట్ల ఆయనకు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. ఇలాంటి పథకం గానీ, ఇంతటి గొప్ప ముఖ్యమంత్రి గానీ దేశంలో ఎక్కడా లేరని కొనియాడారు. గత ప్రభుత్వ హయాంలో కేవలం 1059 రకాల వ్యాధులకు మాత్రమే వైద్యం అందేదని, తమ ప్రభుత్వం ఈ వ్యాధుల సంఖ్యను 3257కు పెంచిందని చెప్పారు. అలాగే అనారోగ్యం పాలైన పేదలు, చికిత్స సమయంలో జీవనానికి ఇబ్బంది పడకుండా ఆరోగ్య ఆసరా పథకం ద్వారా ఆదుకోవడం జరుగుతోందని తెలిపారు. జనవరి 1 నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. ఆరు నెలల పాటు ఈ కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. ఈ శిబిరాల్లో సుమారు 562 రకాల మందులు అందుబాటులో ఉంటాయన్నారు. మొదటి దశలో రాష్ట్రంలో సుమారు 65 లక్షల మందికి వైద్య సేవలను అందించడం జరిగిందన్నారు. ఫ్యామిలీ ఫిజీషియన్ సేవలు, వెల్‌నెస్ సెంటర్ల ఏర్పాటు, 104, 108 సేవల విస్తృతి, పిహెచ్‌సి, సిహెచ్‌సిల ఆధునీకరణ, ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణం, ఉద్యోగాల భర్తీ తదితర చర్యలతో ముఖ్యమంత్రి వైద్య ఆరోగ్య రంగంలో విప్లవాన్ని సృష్టించారని కొనియాడారు.

బడుగు బలహీన వర్గాలకు ఇచ్చిన భరోసానే వైసీపీ మేనిఫెస్టో

ఏ సీఎం చేయని వరాలు మూటలను పేదలకు అందిస్తున్నాం

తూర్పు పాదయాత్రలో ఎంపీ ఎంవీవీ సత్యన్నారాయణ

ఆరిలోవ, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్ :బడుగు బలహీన వర్గాలకు ఇచ్చిన భరోసానే వచ్చే ఎన్నికల్లో వైసీపీ మేనిఫెస్టో అని విశాఖ పార్లమెంట్ సభ్యులు, వైసీపీ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవీవి సత్యనారాయణ అన్నారు. సోమవారం ఆయన తూర్పు నియోజక వర్గంలోని కనకమహాలక్ష్మి నగర్, శివాజీ నగర్ 1, శివాజీ నగర్ 2, శ్రీకాంత్ నగర్, భగత్ సింగ్ నగర్-2, ప్రాంతాలలో పాదయాత్రగా గడపగడపకు వెళ్లి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విశాఖ స్థానిక జీవీఎంసీ 13వ వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ గారితో కలిసి సోమవారం 4వరోజు 8కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. 4వ రోజు పాదయాత్రకు ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా ఎంపీ ఎంవీవీ మాట్లాడుతూ. . తూర్పు నియోజకవర్గంలో 4 రోజుల నుంచి చేస్తున్న పాదయాత్రకు ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారని అన్నారు. ప్రతి రోజు ఉదయం 7 గంటలకు మొద

ఆరోగ్యశ్రీ పథకంలో రూ.25 లక్షల వరకు చికిత్స

జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

అనకాపల్లి, డిసెంబర్ 18, మేజర్ న్యూస్: డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకంలో ఇకపై రూ.25 లక్షల వరకు చికిత్స నిమిత్తం పొందవచ్చని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. అలాగే కుటుంబంలోని ఒక్కరైనా ఆరోగ్యశ్రీ యాప్ ను తప్పక తమ ఫోన్ లోనికి డౌన్లోడ్ చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కుటుంబంలో ఎవరికైనా అనారోగ్య సమస్య ఎదురైనా దురదృష్టవశాత్తు ప్రమాదానికి గురైనా ఆరోగ్యశ్రీ పథకంలో ఉచితంగా చికిత్స పొందవచ్చునని చికిత్సకు అయ్యే ఖర్చు రూ.25 లక్షల వరకు ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ఇప్పుడు ఆరోగ్య శ్రీ ద్వారా క్యాన్సర్ గుండె మార్పిడి చికిత్సలు కూడా చేయడం జరుగుతుందన్నారు. ఆరోగ్యశ్రీలో ఉచిత వైద్యం పొందడం మరింత సులభతరం చేయడం జరిగిందని, 104 కాల్ సెంటర్, హెల్త్ క్లినిక్, ఫ్యామిలీ డాక్టర్ ద్వారా ఆరోగ్యశ్రీ సేవలు పొందవచ్చు అన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ఏఎన్ఎం ఆశా వర్కర్లు ఆరోగ్యశ్రీ యాప్ ను డౌన్లోడ్ చేస్తారని చెప్పారు. ఆరోగ్యశ్రీ

కార్డు ఇప్పుడు స్మార్ట్ కార్డుగా రూపొందించడం జరిగిందని అందులో కార్డుదారుడి ఆరోగ్య విషయాలు అన్నీ ఉంటాయని చెప్పారు. ప్రభుత్వం ఇప్పుడు ఆరోగ్య ఆసరా పథకాన్ని కూడా ప్రారంభిస్తున్నదని, ఆరోగ్యశ్రీ పథకంలో వైద్యం పొంది డిశ్చార్జ్ అయిన తరువాత విశ్రాంత సమయంలో జీవనోపాధి కోల్పోయే పరిస్థితి కలగకుండా ఉండేందుకు రూ. 5వేలు వరకు ఆర్థిక సహాయం బ్యాంకు ఖాతా ద్వారా అందిస్తారని చెప్పారు. ఈ పథకంలో 1519 రకాల చికిత్సలకు ఈ సహాయం వస్తుందన్నారు. అంతేకాకుండా ఆరోగ్యశ్రీ సేవలు సంతృప్తికరంగా లేకపోయినట్లయితే ఫిర్యాదు చేసుకునే అవకాశాన్ని కూడా కల్పిస్తున్నారని చెప్పారు. వైద్యం పొందే సమయంలో ఆరోగ్య మిత్ర కానీ హాస్పిటల్ వారు గానీ మరెవరైనా లంచం అడిగితే 14400 నంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని వెల్లడించారు. అంతకుముందు జిల్లా ఎస్పీ కె.వి మురళీకృష్ణ తో కలిసి ఆయన ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. తరువాత ఆరోగ్యశ్రీ సేవలను గూర్చి తెలియజేసే ఫోల్డర్ విడుదల చేశారు. డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఏ.హేమంత్ గ్రామ వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి మంజులవాణి డి.ఎల్.ఓ డాక్టర్ బాలాజీ డీఎన్ఎంఓ డాక్టర్ కిషోర్ కుమార్, నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్, అనకాపల్లి ఎంపీపీ గొర్లె సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-1,2 పోస్టు అభ్యర్థులకు వయోపరిమితి 44 ఏళ్ళకు పెంచాలి

- ఏఐవైఎఫ్ డిమాండ్.

ఖాళీగా ఉన్నటువంటి 2 లక్షల 30 వేల పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి

అనకాపల్లి రూరల్, డిసెంబర్ 18, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్ - 1,2 ఉద్యోగాల సంఖ్యను పెంచి నియామక నోటిఫికేషన్ ఇవ్వాలని ఏఐవైఎఫ్ అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి వియ్యపు రాజు కోరారు. సోమవారం స్పందన కార్యక్రమంలో భాగంగా డీ ఆర్ ఓ ఛాంబర్ లో శ్రీనివాసరావుకి వినతి పత్రం ఏఐవైఎఫ్ నాయకులు అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక ఏళ్ల నుండి ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ కోసం ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామన్న ప్రభుత్వ ప్రకటనను తాము స్వాగతిస్తున్నామన్నారు. అయితే అభ్యర్థుల వయోపరిమితి మించిపోతున్నందున ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ లో వయోపరిమితిని 42 సంవత్సరాల నుండి 44 సంవత్సరాలకు పెంచాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల లెక్చరర్ పోస్టులకు ఏపీ సెట్ పరీక్షలను వెంటనే నిర్వహించాలని కోరారు. కేవలం ఎన్నికల ప్రచారం కోసం కాకుండా నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి అన్ని ప్రభుత్వశాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీకి చర్యలు తీసుకోవాలని కోరారు. ఆరు సంవత్సరాల నుండి డీఎస్సీ నోటిఫికేషన్ రాలేదని, ప్రభుత్వ ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి కూడా నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బర్నికాన సాయి, ఎన్ మదన్ మోహన్ రావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వెంకుపాలెంలో వై ఏపీ నీడ్స్ జగన్.

అనకాపల్లి రూరల్, డిసెంబర్ 18, మేజర్ న్యూస్: అనకాపల్లి మండలంలోని వెంకుపాలెం గ్రామ సచివాలయం దగ్గర వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఆంధ్రప్రదేశ్ ఇన్లాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, జిల్లా వైయస్సార్సీపి అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు, మండల వైఎస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు పెద్ది శెట్టి గోవింద హాజరై ముందుగా మా నమ్మకం నువ్వే జగనన్న బోర్డు ప్రారంభించి ఆ గ్రామంలో జరిగినటువంటి సంక్షేమ పథకాల ద్వారా ఏ పథకానికి ఎంత ఖర్చు పెట్టారని వివరాలను బోర్డుపై పొందుపరిచి గ్రామ ప్రజలతో జగనే మళ్లీ ఎందుకు ఆంధ్రప్రదేశ్ కి ముఖ్యమంత్రి అవ్వాలని వివరాలను ప్రతి ఒక్కరికి తెలియజేసారు. అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని జగనన్న ఇచ్చే పథకాల అమలు తీరును అభినందించారు. అలాగే మాజీ ముఖ్య మంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. సాయంత్రం ఐదు గంటలకు రామాలయం దగ్గర వైఎస్ఆర్సిపి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాపేటి నాగేశ్వరరావు, సీతానగరం సర్పంచ్ సుంకర చంటి, బాధపు లక్ష్మీ తాతారావు, ఎంపీటీసీ రాపేటి వెంకటేష్, వైస్ ప్రెసిడెంట్ దాడి రమేష్, ఆదారి సూరి అప్పారావు, సచివాలయ కన్వీనర్లు రాపెటి అప్పలనాయుడు, కొత్తపల్లి శ్రీను, పొలమర శెట్టి నర్సింగరావు, దాడి వెంకటరావు, జిల్లా వైఎస్ఆర్సీపీ మహిళా విభాగ కార్యదర్శి కొట్నాల పద్మ కుమారి, ఈఓపిఆర్డి కే ధర్మారావు, ఎంఎల్ఓ మణింద్ర, వాలంటీర్లు, గ్రామ కార్యదర్శి, గృహసారథులు, గ్రామ ప్రజలు, వార్డు మెంబర్లు, గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు పురస్కరించుకొని పేటలో ప్రారంభమైన ఆటల పోటీలు

పాయకరావుపేట డిసెంబర్ 18 మేజర్ న్యూస్:ఈ నెల 21వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు పురస్కరించుకొని నాయకులు,కార్యకర్తలు అంతా కలిసి పాయకరావుపేటలో ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు మార్కెట్ యార్డ్ కమిటీ వైస్ చైర్మన్ గూటూరు శ్రీనివాసరావు తెలిపారు.క్రీడల పోటీలలో భాగంగా ఈ రోజు వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించడం జరిగిందని తెలిపారు.వాలీబాల్ టోర్నమెంట్లో నియోజవర్గ స్థాయిలో సుమారు 20 టీములు పాల్గొంటున్నట్టు తెలిపారు.అదేవిధంగా రేపు కబడ్డీ పోటీలు ప్రారంభమవుతాయని అన్నారు.రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి అనే అంశం పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తామని తెలిపారు.21వ తేదీన ఫైనల్స్ జరుగుతాయని గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధాన ఉంటుందని తెలిపారు.అలాగే జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు నాడు కేక్ కటింగ్,రక్తదాన శిబిరం,నిరుపేదలకు వస్త్రాల పంపిణీ,అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి లంక సూర్యనారాయణ,దేవవరపు సూర్య చక్రం,వైకాపా నాయకులు ధనిశెట్టి బాబురావు,వైస్ ఎంపీపీ పల్లెల మణికంఠ స్వామి,మండల కో ఆప్షన్ సభ్యుడు కాదా రామకృష్ణ,బీసీ నాయకుడు కేశనకుర్తి సత్తిబాబు, గదుల లోవరాజు,పోసిన వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల సారథి జగన్ మోహన్ రెడ్డి



పాయకరావుపేట డిసెంబర్ 18 మేజర్ న్యూస్:పాయకరావుపేట మండలం పి.ఎల్ పురం గ్రామంలో సర్పంచ్ పడాల సోమన్న దొర ఆధ్వర్యంలో రాష్ట్రానికి మళ్ళీ ముఖ్యమంత్రిగా జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు పాల్గొని సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొల్ల బాబురావు మాట్లాడుతూ విద్య అన్ని సమస్యలకు పరిష్కారమని అటువంటి మెరుగైన విద్యను ఉచితంగా అందరికీ సమానంగా అందిస్తున్న ఘనత ఒక్క జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు.సంక్షేమ పథకాల సారథి జగన్ మోహన్ రెడ్డి అని కొనియాడారు.వైకాపా ప్రభుత్వ హయాంలో విద్య వైద్యంతో పాటు వ్యవసాయం కూడా మరింత అభివృద్ధి చెందిందని తెలిపారు.మరలా యధావిధిగా ఈ సంక్షేమ పథకాల కొనసాగాలంటే ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం మన అందరి పైన ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్,వైకాపా మండల అధ్యక్షుడు చిక్కల రామారావు,జిల్లా ప్రచార కమిటీ విభాగ అధ్యక్షులు దగ్గుపల్లి సాయి బాబా,జడ్పిటిసి లంక సూర్యనారాయణ,జగతా శ్రీను,దేవవరపు రాజేష్ కన్నా,ఇసరపు తాతారావు,కోడా కోటేశ్వరరావు, పన్నీరు పాపారావు,వంగలపూడి రామారావు, గెడ్డమూరి శ్రీనివాసరావు,పల్లెల వెంకట్,యజ్జల అన్నవరం,కొంతం నరేష్, పక్కుర్తి లోవ కుమార్, మహిళలు తదితరులు పాల్గొన్నారు

పెద్దదేముడు ఆలయానికి గ్రావెల్ రోడ్డు మంజూరు చేసిన ఎమ్మెల్యే

దుంబ్రిగుడ డిసెంబర్ 18 మేజర్ న్యూస్: -మండలంలోని పో తంగి పంచాయతీ ఆరాధ్య దైవం అయినా పెద్దదేముడు ఆలయానికి గ్రావెల్ రోడ్డు మంజూరు చేస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే శెట్టి. పాల్గుణ చెప్పారు. పోతంగి పంచాయితీ పరిధిలోనున్న 36 గ్రామాలకు ఆరాధ్య దైవంగా కొలుస్తున్న పెద్ద దేవుడు మహోత్సవంలో భాగంగా సోమవారం ఆలయాన్ని సందర్శించి ఇక్కడి పూజారిలతో ప్రత్యేక పూజలను ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంచాయతీ ప్రజలతోపాటు నియోజకవర్గ ప్రజలందరికీ ఆ దేవుని ఆశీస్సులు ఉండాలని అందరూ సుఖశాంతుల ఆయురారోగ్యాలతో పండుగను జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వెంకట్రావు వార్డు మెంబర్లు వివిధ పార్టీ నాయకులు ఆలయ కమిటీ సభ్యులు యువత తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ముందస్తు ఏర్పాట్లు పక్కాగా ఉండాలి

రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ఎం.కే. మీనా

అనకాపల్లి, డిసెంబరు 18, మేజర్ న్యూస్: రానున్న ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండాలని ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లాలోని కలెక్టర్లు ఎస్పీలను ఆదేశించారు. సోమవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల ముందస్తు ఏర్పాట్ల గురించి సమీక్షించారు. 22,23 తేదీలలో జరిగే కేంద్ర ఎన్నికల కమిషన్ సమావేశానికి అన్ని రికార్డులు సిద్ధం చేయాలన్నారు. అనకాపల్లి నుండి జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి, పోలీసు సూపరింటెండెంట్ కె.వి.మురళీకృష్ణ పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా తయారీ, మార్పులు చేర్పులు తొలగింపులు చేస్తున్నామని, పోలింగ్ కేంద్రాల తనిఖీ చేసి వాటి పరిస్థితిని బట్టి తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. స్ట్రాంగ్ రూముల ఏర్పాటు, పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి బి. దయానిధి, సిపిఓ జి రామారావు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ లక్ష్మీదేవి, డిటి రవికుమార్ పాల్గొన్నారు

20 న పోలిపల్లి లో ఐదు లక్షల మందితో యువగళం ముగింపు సభ



తెలుగుదేశం పార్టీ ఉత్తరాంధ్ర ఇంచార్జీ బుద్ధ వెంకన్న వెల్లడి

అనకాపల్లి, మేజర్ న్యూస్: అనకాపల్లి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ అధ్యక్షతన టిడిపి అనకాపల్లి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం జరిగింది . ముఖ్య అతిథిగా హాజరైన ఉత్తరాంధ్ర టీడీపీ ఇంచార్జి బుద్ధా వెంకన్న మాట్లాడుతూ ఈ నెల 20 న విజయనగరం జిల్లా పోలిపల్లి లో జరిగే నారా లోకేష్ బాబు యువగళం పాదయాత్ర ముగింపు సభ ఐదు లక్షల మందితో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. అలాగే అనకాపల్లి నుంచి పదివేల మంది తరలి రావాలని అయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ సభతో వైకాపా నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెట్టడం ఖాయం అని అన్నారు. ఓటమి భయంతోనే కొంతమంది వైకాపా నాయకులు పిచ్చి కుక్కలాగా అరుస్తున్నారు అని అన్నారు.టీడీపీ అధికారంలోకి రాగానే ప్రజాధనాన్ని దోచుకున్న వైకాపా ఎమ్మెల్యేలు,మంత్రులు జైలుకు వెళ్లడం ఖాయం అని అన్నారు. చంద్రబాబు పై ఆరోపణలు చేసిన ప్రతి ఒక్క వైకాపా మంత్రుల్ని ప్రజలే ఊరులలో తిరగనివ్వరని హెచ్చరించారు. రాష్ట్రంలో టీడీపీ కార్యకర్తలు పై అక్రమ కేసులు పెట్టిన వైకాపా నాయకుల పేర్లు, వారికి సహకరించిన అధికారుల పేర్లను ఎర్ర పుస్తకంలో వ్రాసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కాయల మురళి, మాదంశెట్టి నీలబాబు, మళ్ళ సురేంద్ర, కొణతాల శ్రీనివాసరావు, ఉగ్గిన రమణమూర్తి, గొంతిన శ్రీనివాసరావు, కర్రి బాబీ, బిఎస్ఎంకె జోగినాయుడు, పోలారపు త్రినాథ్, బొద్దపు ప్రసాద్, సబ్బవరపు గణేష్, పచ్చికూర రాము, వేగి గోపీ కృష్ణ, సిద్ది రెడ్డి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

యువగళం పాదయాత్ర ముగింపు సభకు తరలిరండి

- టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు చిటిమిరెడ్డి సూర్యనారాయణ

దేవరాపల్లి, డిసెంబర్ 18 (మేజర్ న్యూస్) :టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో భాగంగా ఈనెల 20న భోగాపురంలో జరిగే ముగింపు సభకు భారీగా పార్టీ శ్రేణులు తరలిరావాలని మండల పార్టీ అధ్యక్షులు చిటిమిరెడ్డి సూర్యనారాయణ కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, 2024 ఎన్నికల్లో టిడిపి గెలుపు ఖాయమని అన్నారు. పాదయాత్ర ముగింపు సభకు మండల నలుమూలల నుంచి తరలించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

అనకాపల్లి ఎన్టీఆర్ గ్రౌండ్ అభివృద్ధికి సిఎస్ఆర్ నిధులు మంజూరు

అనకాపల్లి, డిసెంబర్ 18 (మేజర్ న్యూస్) :అనకాపల్లి ఎన్టీఆర్ మున్సిపల్ గ్రౌండ్ లో క్రీడా ప్రాంగణాన్ని అభివృద్ధి చేయుటకు నిధులు మంజూరు చేయాలని కేంద్ర ఓడ రేవులు, షిప్పింగ్ శాఖ మంత్రి శర్వానంద్ సోనోవాల్ కి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బి.వి సత్యవతి వినతి పత్రం అందజేయడం జరిగింది. అందుకు సానుకూలంగా స్పందించి గ్రౌండ్ అభివృద్ధి పనులకు సిఎస్ఆర్ నిధులు 25 లక్షలు విడుదల చేసిన విశాఖ పోర్ట్ ట్రస్ట్ యాజమాన్యం, పోర్ట్ చైర్మన్ అంగముత్తు కి, కేంద్ర మంత్రి శర్వానంద్ సోనోవాల్ కి పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ సత్యవతి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాగా ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అడుదాం ఆంధ్ర కార్యక్రమానికి గ్రౌండ్ అభివృద్ధి పనులు ఎంతగానో దోహదపడతాయని ఎంపీ డాక్టర్ సత్యవతి తెలియజేశారు

17వ సూర్య
అనకాపల్లి-అల్లూరి

అల్ ఇండియా అంతర్ విశ్వ విద్యాలయాల ఖో ఖో పోటీలకు

అర్హత సాధించిన డైట్ విద్యార్థి

అనకాపల్లి, మేజర్ న్యూస్:ఇటీవల జరిగిన జె.యెన్.టి.యు. జి.వి అంతర కళాశాలల ఖో ఖో పోటీలలో దాడి ఇన్స్టిట్యూట్ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (డైట్) బిటెక్ రెండవ సంవత్సరము చదువుతున్న సిఎస్ ఈ విద్యార్థి బి.అలేఖ్య గోల్డ్ మెడల్ సాధించింది . అలాగే ఈనెల 26 నుంచి 30 తేదీలలో చెన్నై సెంట్రల్ యూనివర్సిటీ లో జరుగు అంతర్ విశ్వ విద్యాలయాల ఖోఖో పోటీలలో పాల్గొంటున్నట్లు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ బి .సి హెచ్ శ్రీనివాసరావు తెలిపారు . తమ కళాశాల విద్యార్థి అంతర కళాశాలల పోటీలలో గోల్డ్ మెడల్ సాధించి, అంతర్ విశ్వ విద్యాలయాల ఖో ఖో పోటీలకు అర్హత సాదించడం పట్ల కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ . వైకుంఠరావు , డీన్ అకాడెమిక్స్ డాక్టర్ . కే పార్వతి , డీన్ అకాడెమిక్స్ కో ఆర్డినేటర్ కృష్ణ నాగ్ ,కళాశాల అధ్యాపక , అధ్యాపకేతర సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

కేజే పురంలో శ్రీ సుబ్రహ్మణ్య స్వామికి పూజా -హోమం

వి మాడుగుల, డిసెంబర్ 18, మేజర్ న్యూస్:మాడుగుల మండలంలోని రెండవ మేజర్ పంచాయతీ కే జే పురం జంక్షన్ లో శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారికి భక్తులు పంచామృత అభిషేకములు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక చైర్మన్ రాపేటి రామ కొండలరావు ఆధ్వర్యంలో శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారికి తమలపాకులు ,నెయ్యితో హోమాన్ని నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పుట్టా రాంబాబు పాలకుర్తి సురేంద్ర అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్షలో పని చేస్తున్న ఉద్యోగులకు వై కె ఎస్ మద్దతు

దేవరాపల్లి డిసెంబర్ 18, మేజర్ న్యూస్:సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఉద్యోగుల అందోళనకు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయకార్మికసంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి డి వెంకన్న మద్దతు తెలిపారు. సోమవారం జేఏసీ పిలుపుమేరకు దేవరాపల్లి మండలం సమగ్ర శిక్ష ఉద్యోగుల అందోళనలో పాల్గొని మద్దతు తెలిపిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈ నెల 16 నుంచి 19 వరకు పెన్డౌన్, మౌస్ డౌన్ కార్యక్రమాన్ని చేపట్టారాని, వీరి న్యాయమైన సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేసారు. ప్రతి మండల ఎంఆర్సి వద్ద నిరసన కార్యక్రమం లో సమగ్ర శిక్షలో పనిచేస్తున్న అన్ని విభాగాల ఉద్యోగులు అందరూ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు.గత నాలుగు నెలలగా జీతాలు లేక కుటుంబ పోషణ ఇబ్బంది కరంగా మారిందనిఅన్నారు. అందు వలన ఈనెల 4 వ తారీఖున ఆవేదన దీక్ష అనకాపల్లి జిల్లా కలెక్టరేట్ వద్ద చేస్తారని అతర్వాత 11 వ తేదీన చలో విజయవాడ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల నుంచి వచ్చి చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేశారని ఈకార్యక్రమానికి ముఖ్య యూనియన్ నాయకులు పాల్గొన్నారని తెలిపారు. 19వ తేదీ వరకు ప్రభుత్వం స్పందించకపోతే డిసెంబరు 20 నిరవధిక సమ్మెకు దిగుతారని అంతవరకు తెచ్చుకోకుండా వారి న్యామైన డిమాండ్లు పరిష్కరించాలని వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు ఈకార్యక్రమంలో పిపార్వతి, సిహెచ్ రమేష్ యం శ్రీను పి గంగాధర్ వివి, రమణ కె మాధవి పిబియస్ ఉపేంద్ర వైసాగర్ టి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా సీఎం జగన్ కృషి

దేవరాపల్లి,డిసెంబర్ 18 (మేజర్ న్యూస్): గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు అన్నారు. మండల కేంద్రమైన దేవరాపల్లి చిన్నం నాయుడు నగర్ లో డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు చొరవతో మంజూరైన సిసి రోడ్లు నిర్మాణ పనులను ఆమె తోపాటు సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొప్పల వెలమ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ వరదపరెడ్డి సింహాచలం నాయుడు, గొర్లె సన్యాసినాయుడు (ఫాస్ట్ ఫుడ్ నాయుడు), గుండు రాంబాబు వాలేటి నాగరాజు, సోమిరెడ్డి పేరు నాయుడు,వార్డు మెంబర్లు దీవి శంకర్రావు, ఎడ్ల బంగారు నాయుడు, వరదపురెడ్డి చందర్రావు, చలుమూరు చంద్రమోహన్, ఈవో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ మైనార్టీ హక్కుల దినోత్సవం

దేవరాపల్లి : ప్రపంచ మైనార్టీ హక్కుల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా కోర్టు ప్రాంగణంలో నాయ సేవా సదన్ హాల్లో జిల్లా జడ్జి వెంకట శేషమ్మ అధ్యక్షతన రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన హక్కుల దినోత్సవం కార్యక్రమంలో ప్రధానమంత్రి న్యూ 15 మైనారిటీస్ పాయింట్స్ జిల్లా సభ్యులు డాక్టర్ గొర్లె టైటస్ పాల్గొని అల్ప సంఖ్య వర్గాల హక్కుల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ముస్లిమ్స్ జై సిక్కులు ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మీ ఆఫ్ ది లార్డ్ మినిస్ట్రీ వ్యవస్థాపకులు దైవజనులు రెవ డా అరుణ్ పాల్ పాల్గొన్నారు బ్రదర్ జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.

వైయస్సార్ బీమా తక్షణ సహాయం పంపిణీ

మునగపాక, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్: మునగపాక బీసీ కాలనీలో అనారోగ్యంతో చనిపోయిన శరగడం రాము భార్యకు వైయస్సార్ భీమాలో భాగంగా సోమవారం పదివేల రూపాయల నగదును తక్షణ సహాయం కింద అందజేశారు. జడ్పిటిసి పెంటకోట సోంబాబు, సర్పంచ్ దిమ్మల అప్పారావు, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆదారి గణపతి అచ్చియ్య నాయుడు ,పంచాయతీ ఉప సర్పంచ్ బొడ్డేడ అప్పలనాయుడు, మునగపాక పిఎసిఎస్ పర్సన్ ఇన్చార్జి కోనపల్లి రామ మోహన్ రావు ,మండల వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యదర్శి ఆదారి కాశి బాబు ,మునగపాక ఉత్సవ కమిటీ చైర్మన్ వేగి కృష్ణ, వెల్ఫేర్ అసిస్టెంట్ భాస్కరరావు కలిసి అందజేసారు.

యువగళం - నవశకం బహిరంగ
సభకు జాతరలా తరలి రావాలి

- జనసేన నేత గురాన అయ్యలు

విజయనగరం టౌన్, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్: జగన్‌రెడ్డి విధ్వంస పాలనకి చరమగీతం పాడేందుకు విజయనగరం జిల్లా నుంచే సమిష్టిగా సమరశంఖం పూరించాలని జనసేన నేత గురాన అయ్యలు పిలుపునిచ్చారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నజి యువగళం-నవశకం బహిరంగ సభ కు జిల్లా నలుమూలల నుంచి [illegible] నీర మహిళలు తరలి వచ్చి విజయవం తం చేయాలని కోరారు. జిల్లా ప్రజానీకాన్ని ఈ బహిరంగ సభకు సాదరంగా ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టి న యువగళం పాదయాత్ర విజయోత్సవ సభ డిసెంబరు 20వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు విజయనగరం జిల్లాలోని భోగాపురం మండలం పోలిపల్లిలో ప్రారం భవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, జనసేన, తెలుగుదేశం పార్టీల ముఖ్య నేతలు, కార్యకర్తలు హాజరవుతారని తెలిపారు.

నీలాయమ్మ సత్రం భూములను
కబ్జాదారుల నుంచి కాపాడాలి



విజయనగరం టౌన్, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్: విజయనగరం పట్టణం లో శిల్పారామం ను ఆనుకుని ఉన్న నీలయమ్మ సత్రం కు చెందిన దేవాదాయ శాఖ భూములను కొంతమంది కబ్జా చేస్తున్నారని, వాటిని దురాక్రమణ నుండి సంర క్షించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం విజయనగరం జి ల్లా కలెక్టరేట్ లో వినతిపత్రం అందించారు. విజయనగరం నియోజకవర్గం తెలు గుదేశం పార్టీ నాయకులు గ్రీవిన్స్ సెల్ లో ఫిర్యాదు చేసి కబ్జాకు గురైన భూముల ను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐ.వి.పి. రాజు, పట్టణ పార్టీ అధ్యక్షులు ప్రసాదుల లక్ష్మి వర ప్రసాద్, పట్టణ ప్రధాన కార్యద ర్శి ఏ.బంగారు బాబు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కనకల మురళీమోహన్ , మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గంటా పొలినాయుడు,వేచలపు శ్రీనివాసరావు, పార్టీ బీసీ సెల్ విజయనగరం నియోజకవర్గం అధ్యక్షులు కొండ్రు శ్రీనివాసరావు, మైలపల్లి పైడి రాజు,ఎస్.ఎం.కె.భాషా తదితరులు పాల్గొన్నారు.

తుపాన్ వల్ల నష్టపోయిన రైతులకు
ఎకరాకి 30వేలు ఇవ్వండి

టీడీపీ, జనసేన నాయకులు డిమాండ్

మాకవరపాలెం, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్: మిచౌంగ్ తుపాన్ కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని మాకవరపాలెం మండల తెలుగుదేశం, జనసేన నాయకలు సోమవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్ర మం చేపట్టారు. అనంతరం తహశీల్దార్ ప్రసాదరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాకవరపాలెం మండలంలో అన్ని గ్రామాల లో వరి పండించిన ప్రతీ రైతు మిచాంగ్ తుపాన్ వలన పూర్తిగా నష్టపోయారని, తుపాన్ రావడం వల్ల మండలంలో 2వేల ఎకరాల వరి పంట దెబ్బతిందన్నారు. తుపాన్ పోయి 10 రోజులు కావస్తున్నా నష్టాన్ని సర్వే చేసి రైతులకు నష్టపరిహారం ఇవ్వలేదన్నారు. ప్రభుత్వం ప్రకటించిన హెక్టారుకు 17వేలు రైతుకు ఏ మాత్రం సరిపోదని, ప్రభుత్వం చేపట్టిన నష్టపరిహారం సర్వే విధివిధానాలు రైతులకు వ్యతిరేకంగా జిఒ ఇవ్వడం జరిగిందన్నారు. కావున పంట నష్టపరిహారం కింద వరి రైతులకు ఎకరానికి 30వేలు ఇవ్వాలని, తుపాన్ ముందు వరి పంట కోసి కుప్పలు పెట్టుకున్న రైతులకు కూడా పరిగణలోనికి తీసుకోని నష్టపరిహారం ఇవ్వాలన్నారు. తడిసిన ధాన్యం మొత్తం ప్రభుత్వమే కొనుగోలు చేసి క్వింటాకు 3వేలు ఇవ్వాలన్నారు. 33 శాతం పంట ధాన్యం నష్టపోతే రైతుకు నష్టాన్ని పరగణించం అన్నారని, దానిని రద్దు చేసి తడిసిన పొలాన్ని మొత్తం పరిగణలోనికి తీసుకొని రైతులను ఆదుకోవాలన్నారు. అలాగే మండలంలో పడిపోయిన ఇళ్లకు, కోతకు గురైన రోడ్లకు, వాగులు, చెరువులు యుద్ధ ప్రాతిపదికన వెంటనే పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు ఆర్‌వై.పాత్రుడు, మండల పార్టీ ఉపాధ్యక్షులు కేతిరెడ్డి చిరంజీవి, మండల పార్టీ జనరల్ సెక్రటరీ ఒబ్బలరెడ్డి గోవింద, శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు, జనసేన పార్టీ కార్యదర్శి సప్పా నానాజీ, జిల్లా సంయుక్త కార్యదర్శి నమ్మి రమణరాజు, టీడీపీ, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

2968 మంది 'ఆడుదాం ఆంధ్ర' ఆటల పోటీలకు పేర్లు నమోదు

- ఆడదాం ఆంధ్ర ఆటల పోటీలకు ఏర్పాట్లు
- ఎంపిడిఓ పైడితల్లి

గరుగుబిల్లి, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్: ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలకు సంబంధించి మండల పరిధిలోని ఆయా గ్రామ సచివాలయాల పరిధిలో 2968 మంది క్రీడాకారులు తమపేర్లను నమోదు చేసుకు న్నారని మండల పరిషత్ అభి వృద్ధి అధికారిని జి పైడితల్లి తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో సోమవారం ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో పైడితల్లి మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర ఆటలు పోటీలకు సంబంధించి గరుగుబిల్లి సచివాలయము నుండి 204 మంది క్రీడాకారు లు ఆటల పోటీలు తమపేర్లను నమోదు చేసుకున్నారని పేర్కొ న్నారు. అదే విధముగా పెద్దూ రు141, పెదగుడబ 174, కొత్తూరు 205, గొట్టివలస 174, రావివలస 249, నాగూరు 289, సంతోషపురం 219, తోటపల్లి 405, ఉల్లిభద్ర 181, ఉద్దవోలు సచివాలయం పరిధిలో 369,రావు పల్లి సచివాలయం పరిధి లో 177, చినగుడబ గ్రామసచి వాలయం పరిధిలో 181మంది క్రీడాకా రులు తమపేర్లను నమోదు చేసుకోవడం జరిగిందని ఎంపీడీవో పైడితల్లి పేర్కొ న్నారు. ఇప్పటికే ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలకు అవసర మైన క్రీడా సామాగ్రిని పంపిణీ చేశామని వెల్లడించారు. అదే విధముగా ఆటల పోటీలకు సంబంధించి మైదానాలను సిద్ధం చేయాలని ఇప్పటికే మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని జిల్లాపరి షత్ ఉన్నత పాఠశాలల వ్యా యామ ఉపాధ్యాయులకు తెలియజేయడం జరిగిందన్నారు.

జగనన్నకు చెబుదాంకు 205 వినతులు

- ధాన్యం సేకరణ పై ప్రత్యేకాధికారులు తనిఖీలు చేయాలి
- సంయుక్త కలెక్టర్ మయూర్ అశోక్

విజయనగరం బ్యూరో, డిసెంబరు 18, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ కార్యాల యంలో సోమవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి విన తుల స్వీకరణ కార్యక్రమాన్ని సంయుక్త కలెక్టర్ మయూర్ అశోక్, ఆధ్వర్యంలో నిర్వహించారు. విజయనగరం ఆర్.డి.ఓ సూర్య కళ డిప్యూటీ కలెక్టర్లు డి. వెంకటేశ్వర రావు, బి.సుదర్శన దొర, రాజేశ్వరి, సుమబాల, సుధారాణి , తదిత రులు వినతులు స్వీకరించి సంబంధిత అధికారులకు వాటి పరిష్కారం కోసం పంపించారు. జగనన్నకు చెబుదాంకు మొత్తం 205 వినతులు అందగా వీటిలో అత్యధికంగా రెవిన్యూ శాఖకు సంబంధించి 134, డి.ఆర్.డి.ఏ.కు 23, గ్రామ, వార్డు సచివాలయాల విభాగానికి 18, జిల్లా పంచాయతీ శాఖకు 10 చొప్పున , గృహనిర్మాణ శాఖకు 08, మునిసిపల్ శాఖకు 04, వైద్య ఆరోగ్య శాఖకు 04, చొప్పున వినతులు అందాయి. ఆయా శాఖలకు అందిన వినతులను సకాలంలో అర్జీదారుల సంతృప్తి మేరకు పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.

ధాన్యం కొనుగోళ్ళ పై దృష్టి పెట్టాలి :

స్పందన అనంతరం సంయుక్త కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోళ్ళు మొదలయ్యాయని, ప్రత్యేకాధికారులు రైతు భరోసా కేంద్రాలను సందర్శించి అన్ని చోట్ల ప్రారంభించింది లేనిదీ తనిఖీలు చేయాల న్నారు. గన్నీ సంచులు ఉన్నదీ లేనిదీ , కొనుగోళ్ళ లో ఏవైనా సాంకేతికపరమైన సమస్యలు ఉంటె వెంటనే తన దృష్టికి గానీ లేదా డి.ఎస్.ఓ దృష్టి కి గానీ తేవాలని సూచించారు. వర్షాల వలన కొంత ఆలస్యంగా మొదలయ్యిందని, కొనుగోళ్ళు వేగంగా , సక్రమంగా జరిగేలా చూడాలని తెలిపారు.

తెరుచుకున్న అంగన్‌వాడీ కేంద్రాలు

- ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో పిల్లలకు భోజనం

విజయనగరం బ్యూరో, డిసెంబరు 18, మేజర్‌న్యూస్: జిల్లావ్యాప్తంగా అన్ని అంగన్‌వాడీ కేంద్రాలు సోమవారం నుంచి తెరచి వాటి నిర్వహణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎస్.నాగలక్ష్మి జారీచేసిన ఆదేశాల మేరకు అన్ని మండలాల్లో సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో సోమవారం అంగన్‌వాడీ కేంద్రాల తలుపులు తెరచుకున్నాయి. జిల్లాలో మొత్తం 2499 కేంద్రాలు వుండగా అన్ని కేంద్రాలు సోమవారం తెరిచారు. వీటిలో 1,051 కేంద్రాలకు పిల్లలు హాజరు కావడంతో వారికి ఆయా గ్రామాల్లోని పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం తయారుచేసే మహిళా సిబ్బందితో వంటచేసి పౌష్టికాహారం అందించారు. వారికి అన్నం, టొమాటో పప్పు, కొన్ని చోట్ల కూరలు వండి వేడివేడి ఆహారం అందజేయడం జరిగిందని మహిళాశిశు సంక్షేమశాఖ ప్రాజెక్టు డైరక్టర్ శాంతకుమారి చెప్పారు. మంగళవారం నుంచి దాదాపు అన్ని కేంద్రాల్లోనూ పిల్లలకు ఆహారం అందించడం జరుగుతుందన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల పెన్ డౌన్ తో
నిరసన 20 నుండి సమ్మె



మునగపాక, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్: మండల విద్యాశాఖ, సమగ్ర శిక్ష లో పని చేస్తున్న ఒప్పంద ఉద్యోగులు జగన్మోహన్ రెడ్డి ఇచిన హామీ ప్రకారం సమగ్ర శిక్ష ఉద్యోగుల ను రెగ్యులర్ చేయాలని, కనీసం హెచ్ ఆర్ పాలసీ ఇచ్చి వేతనాలు పెంచాలని 3 వ రోజు పెన్ డౌన్ చేస్తూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ మోకాళ్లపై నుంచొని స్థానిక ఎం ఆర్ సి కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసారు. ప్రభుత్వం తమ డిమా%శీ%డ్స్ ను పరిష్కరించకపోతే 20 వ తేదీ నుండి నిరవధిక సమ్మెకు వెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో బి అచ్యుత కృష్ణ, కర్రీ లక్ష్మీనారాయణ, జి నూకేశ్వరరావు, రామలక్ష్మి, ఆర్ అమ్మాజీ, ఎం ఆర్ సి సిబ్బంది పాల్గొన్నారు. వీరి ఆందోళనకు ఏపిటిఎఫ్ అధ్యక్షులు ఎమ్. వై రాము, గౌరవ అధ్యక్షులు రామ్మోహన్, దుర్గాప్రసాద్, పి ఆర్ టి య నాయకులు చంటిబాబు నరసింహారావు మద్దతుగా నిలిచారు.

మోకాళ్లపై నిలబడి నిరసన చేపట్టిన సర్వ శిక్ష ఉద్యోగులు

సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

గరుగుబిల్లి, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్: సమగ్రశిక్ష ఉద్యోగు లకు తక్షణమె పెండింగ్ బకా యివేతనాలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 16వ తేదీనుండి చేపట్టిన పెన్ డౌన్ కార్యక్రమములో భాగముగా సోమవారం మోకాళ్లపై నిలబడి నిరసన తెలియజేశారు. ఈ మేరకు మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనం ఎదుట సమగ్రశిక్ష ఉద్యోగులు బోను రామకృష్ణ,రేగిడి రాంబా బు,రమ ణమ్మ, వాకాడ శార ద,తదితరులు మోకాళ్లపై నిల బడి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగు జీతాలను తక్షణమే విడుదల చేయడంతో పాటు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశా రు. సమస్య లు పరిష్కరిం చాలని కోరుతూ ప్రస్తుతం పెన్ డౌన్ కార్యక్రమమును చేపడు తున్నా మని తెలిపారు. ఈ నెల 20వ తేదీలోగా సమస్యలు పరిష్కరించకపోతే నిరవధిక సమ్మె చేయనున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిలు ఎడ్ల యశోద, ఎం శంకరరావు, ఐ సి ఆర్ టి యర్రా వీర్రాజు, తదితరులు పాల్గొన్నారు.

25 లక్షల వరకు ఆరోగ్య శ్రీలో ఉచిత వైద్యం

- తాడేపల్లి నుండి ప్రారంభించిన సీఎం జగన్ మోహన్ రెడ్డి
- వీడియోకాన్ఫరెన్స్ లో పాల్గొన్న మండల అధికారులు

గరుగుబిల్లి, డిసెంబరు 18, మేజర్‌న్యూస్: వైయస్ఆర్ ఆరోగ్యశ్రీ పై అవగాహ న, నూతన ఫీచర్స్ తో విడుదల చేసిన అరోగ్యశ్రీ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం రాష్ట్ర ముఖ్య మంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లి నుండి ప్రారంభిం చిన నేపథ్యంలో వీడియో కాన్ఫ రెన్స్ కార్యక్రమంలో మండల అధికారు లు పాల్గొన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రంలో ఏర్పా టు చేసిన వీడియో కాన్ఫరెన్స్ లో మండల పరిషత్ అభివృద్ధి అధికారిని జి పైడిత ల్లి, ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం వైద్యాధి కారులు డాక్టర్ కె కె సాగర్ వర్మ,డాక్టర్ ఎస్ సంతోష్ కుమార్ లుహాజరయ్యారు. అదేవిధంగా ప్రభుత్వం వైయస్ ఆర్ ఆరో గ్య శ్రీ పథకం క్రింద పరిమితిని రూ.25 లక్షలకు పెంచడం జరిగిందన్నారు. వై యస్ఆర్ ఆరోగ్యశ్రీ కార్యక్ర మంలో 3257 చికిత్సలను 2309 ప్రభుత్వ, ప్రైవేట్ ఆసు పత్రులలో పొందవచ్చని ఆయ న చెప్పారు. హైదరాబాదు, చెన్నై, బెంగుళూ రు వంటి ఇతర రాష్ట్రాల్లోని 136 కార్పొ రేట్ ఆసుపత్రులలో సైతం వైద్యం పొంద వచ్చని ఆయన చెప్పా రు. ప్రతీ కుటుంబానికి ఆరోగ్య శ్రీ పథకం గూర్చి తెలియా లని చెప్పారు. జగన న్న ఆరోగ్య సురక్ష జనవరి 1వ తేదీ నుండి రెండవ దశ ప్రారంభం అవుతుం దని పేర్కొ న్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రతీ మంగళ వా రం, శుక్రవారం వైద్య శిబి రాలు జరుగుతాయని, పట్టణ ప్రాంతాల్లో బుధవారం జరుగు తాయని చెప్పారు. వీటిపై సరైన పర్యవేక్షణ చేయాలని అన్నారు.

మెరిట్ లిస్టుపై డిసెంబరు 21లోగా అభ్యంతరాలు తెలపాలి

- వెబ్‌సైట్‌లో వైద్య కళాశాల నియామకాల తాత్కాలిక మెరిట్ జాబితా
- ప్రిన్సిపాల్ డా.కె.పద్మలీల

విజయనగరం బ్యూరో, డిసెంబరు 18, మేజర్‌న్యూస్: నగరంలోని ప్రభుత్వ వైద్యకళాశాలలో నాలుగు విభాగాల్లో పోస్టుల నియామకాలకు సంబంధించి తాత్కా లిక మెరిట్ జాబితాను, ఒక కేటగిరీకి సంబంధించి రివైజ్డ్ ప్రొవిజినల్ మెరిట్ జాబితాను ఆన్ లైన్‌లో వుంచడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.పద్మలీల తెలిపారు. ఎలక్ట్రీషియన్ గ్రేడ్-3, ఆఫీసు సబార్డినేట్, స్టోర్ అటెండెంట్, జనరల్ డ్యూటీ అటెండెంట్ తదితర నాలుగు విభాగాల పోస్టులకు ప్రొవిజనల్ మెరిట్ జాబితాను, ఎలక్ట్రికల్ హెల్పర్‌కు సంబంధించి రివైజ్డ్ ప్రొవిజినల్ మెరిట్ జాబితాను ఆన్‌లైన్‌లో పొందుపరిచామన్నారు. విజయనగరం జిల్లా అధికారిక వెబ్‌సైట్ http://vizianagaram.ap.gov.in లేదా http://vizianagaram.nic.in లోగాని లేదా ప్రభుత్వ వైద్యకళాశాల, విజయనగరం వారి వెబ్‌సైట్ http://gmcvizianagaram.ap.gov.in లోగాని ప్రొవిజినల్ మెరిట్ జాబితాలను పరిశీలించవచ్చున్నారు. అభ్యంతరాలను డిసెంబరు 19 నుంచి 21వ తేదీ వరకు ప్రభుత్వ వైద్య కళాశాల పనివేళల్లో ఉదయం 10-30 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయంలో అందజేయవచ్చున్నారు. కళాశాలలో పోస్టుల నియామకాల కోసం వైద్య విద్యాశాఖ డైరక్టర్, జిల్లా కలెక్టర్ వారి ఆదేశాలను అనుసరించి 20 విభాగాల్లో 63 పోస్టుల్లో నియామకాల కోసం నోటిఫికేషన్లు జారీచేయడం జరిగిందని పేర్కొన్నారు.

అంగన్వాడి సెంటర్లు
తెరిపించుటకు అధికారుల సిద్ధం

అడ్డుకున్న టిడిపి వర్గీయులు

రావికమతం, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్: మండలంలో గుడ్డి ప రావికమ తం, ఆర్జాపురం అంగన్వాడి సెంటర్ల ను తెరిపించుటకు పంచాయతీ కార్యదర్శు ల ఆధ్వర్యంలో సోమవారం ప్రయత్నం చేశారు. అంగన్వాడి సిబ్బంది సమ్మె లో ఉండగా సెంటర్ల తాళాలు పగలగొట్టడం తీవ్రమైన నేరమని ఆయా గ్రామా లకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మండల టిడిపి పార్టీ అధ్యక్షులు రాజన కొండ నాయుడు, గంజి ఈశ్వరరావు, ఎంపీటీసీ గంజి సూర్యనారాయణ వేపాడ నాగేశ్వరరావు జనసేన పార్టీకి చెందిన గంజి శ్రీనివాసరావు లు అడ్డు తగిలి అధికారులు ను తాళాలు పగలగొట్టకుండా తిరిగి పంపించేశారు దొడ్డి దారిన తాళాలు పగలగొట్ట తే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కొంటారని అధికారులకు తెలుగుదేశం పార్టీ వర్గీయులు హెచ్చరించారు.

ఈ నెలాఖరు నుండి సాగు నీరు సరఫరా నిలుపుదల

- తోటపల్లి ప్రాజెక్టు డి.ఈ.ఈ రఘునాధరావు వెల్లడి
- ఇప్పటికే కొంత మేరతగ్గించిన నీటి సరఫరా

గరుగుబిల్లి, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్: తొటపల్లి ప్రాజెక్టు కుడిప్రధాన కాలు వ ద్వారా సరఫరా చేస్తున్న సాగునీరును ఈనెలాఖరునుండి నిలుపు దల చేయను న్నామని తోటపల్లి ప్రాజెక్ట్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తంగుడు రఘునా థరా వు వెల్లడించారు. ఈమేర కు సోమవారం స్థానిక విలేకరు లతో మాట్లాడారు. కుడి ప్రధాన కాలువ పరిధిలోని గ్రామాల్లో వరిపంట పనులు ప్రారంభం కావడంతో నీటిసర ఫరాను ప్రస్తుతం తగ్గించడం జరిగిం దన్నారు. ప్రస్తుతంకాలువ పరిధిలోని గ్రామాలకు సాగు నీరు అవసరం లేనప్పటికీ చీపురుపల్లి, రాజాం, తదితర ప్రాంతాల రైతులు చెరువుల్లో నీరునిల్వ చేసుకునేందుకు సాగునీరు సరఫరా చేయాలని కోరడం జరిగిందన్నారు. ఈనేప థ్యంలోనే ఈనెలాఖరువరకు తోటప ల్లి ప్రాజెక్టు కుడిప్రధాన కాలువద్వారా సాగునీటిని సరఫరా చేస్తున్నామన్నారు. ఈ మేరకు సాగునీటి చెరువుల్లో నీరునిల్వ చేసుకోవాలని పేర్కొ న్నారు. ఏదిఏమైనప్పటికీ ఈ నెలాఖరు నుండి సాగునీరు సరఫరాను నిలుపుదల చేయ డం జరుగుతుందని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రఘు నాధరావు తెలిపారు.

రభీసీజన్‌కు సాగు నీరు విడుదల చేయాలని వినతి

అధికారులకు వినతి అందజేసిన టిడిపి కన్వీనర్ మధు తదితరులు

గరుగుబిల్లి, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్: తోటపల్లి పాత రెగ్యు లేటర్ పరిధిలో ని కుడి, ఎడమ కాలువల ద్వారా ప్రస్తుత రబీ సీజన్ కు సంబంధించి సాగు నీరు విడుదల చేసేందుకు చర్యలు చేపట్టాలని కోరుతూ జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావుకు మండల తెలు గుదేశం పార్టీ అధ్యక్షులు అక్కే న మధుసూదనరావు సోమవా రం వినతిపత్రం అందజే శారు. ఈమేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతుల పరిష్కారవేదిక (స్పందన)లో మధుసూదనరావుతో పాటు జిల్లా తెలుగు దేశంపార్టీ బీసీ విభాగం ఉపాధ్యక్షులు అంబటి తవిటనాయుడు(రాంబాబు) జిల్లా తెలుగుయువత ఉపాధ్య క్షుడు కోట భరత్ కుమార్ (సుమన్)లు జాయింట్ కలెక్టర్ కు సాగునీరు విడుదలకు సంబంధించి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ గత నాలు గు సంవత్సరములుగా ప్రాజెక్టు లో నీరు ఉన్నప్పటికి సాగుకు వినియోగించకుండా సముద్రం పాలు చేస్తున్నారని తెలియ జేశారు. అదేవిధంగా ఆధునికీ కరణ పనులు పేరు చెప్పి తోటపల్లి ప్రాజెక్టు అధికారులు సాగునీరు విడుదల చేయడం లేదన్నారు. దీంతో రైతులు రెండవ పంట వేసుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ మేరకు సాగునీరు విడుదలకు సంబంధించి చర్యలు చేపట్టా లని మధుసూదనరావు తదితరులు కోరారు.

వయో పరిమితి విషయంలో అన్యాయం

జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పూడి శ్రీనివాసరావు

విజయనగరం కలెక్టరేట్, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్: గ్రూప్- 1,2 పరీక్షల కొరకు విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం చాలా మంది నిరుద్యోగులకు వయో పరిమితి విషయంలో అన్యాయం జరుగుతుందని జిల్లా యువజన కాంగ్రెస్ అధ్య క్షులు పూడి శ్రీనివాస్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని గ్రీవిన్స్ సెల్ లో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యర్థుల వయో పరిమితి ని 42 సం. నుండి 4సం. లకు పెంచడం ద్వారా నిరుద్యోగులకు న్యా యం జరిగేలా చూడాలన్నారు. అలాగే విడుదల చేసిన పోష్టుల సంఖ్య ను పెంచి తిరిగి రీ-నోటిఫికేషన్ ని విడుదల చేయాలన్నారు. విజయనగరం జిల్లా జాయింట్ కలెక్టర్ కువినతి పత్రాన్ని జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పూడి శ్రీనివాసరావు , ఏ.పి.వై.సి. జనరల్ సెక్రటరీ కుందేటి ప్రకాష్ పాల్గొన్నారు.

సిపిఐ కామ్రేడ్ మాకిరెడ్డి రాజుబాబు
ఆశయాలతో పని చేయాలి

గొలుగొండ, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్: గొలుగొండ మండలం చోద్యం గ్రామంలో కామ్రేడ్ మాకిరెడ్డి రాజుబాబు 25వ వర్ధంతి సందర్భంగా స్థూపం వద్ద జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ, జిల్లా రైతు సంఘం సీనియర్ నా యకులు మేకా సత్యనారాయణ మాట్లాడుతూ కామ్రేడ్ మేకా సూరిబాబు నాయ కత్వం లో పనిచేసిన కామ్రేడ్ మాకిరెడ్డి రాజుబాబు యువజన వయసు నుండి క మ్యూనిస్టు సిద్ధాంతాలతో యువతకి ఆదర్శంగా నిలుస్తూ ఎన్నో భూపోరాటాలు ద్వా రా ప్రజలకు భూముల అప్పగించే పనిలో నిరంతరం పోరాటాలు చేసేవారన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా అందరూ పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు జి.గురుబాబు, సిపిఐ మండల కార్యవర్గ సమితి సభ్యులు మేకా భాస్కరరావు, లగుడు శ్రీను, పోతల సత్యనారాయణ, గోలుకొండ సత్యనారాయణ, సత్యనారాయణ గూనురు సత్యనారాయణ, లగుడు బాబులు, నాగిరెడ్డి సత్యనారాయణ కుమారులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్ పరిశీలించిన సర్పంచ్ శంకర్

నరసన్నపేట,డిసెంబర్18(మేజర్న్యూస్):నరసన్నపేట గ్రామపంచాయతీ డంపింగ్ యార్డ్ పరిశీలించిన మేజర్ పంచాయితీ సర్పంచ్ బురల్లి శంకర్. చెత్త నిలువలు పేరుకుపోవడంతో,చెత్త డంపింగ్ వాహనాలు లోపలికి వెళ్ళలేని

జెసిబిను ఉపయోగించి చెత్త నిలువను చదును చేయించే ప్రక్రియను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ జేఈ ,పంచాయితీ ఈఓ సవర చిన్నారావు ,పంచాయితీ ఆఫీసు సిబ్బంది మురళి పాల్గొన్నారు.

పెరటి కోళ్లు ప్రారంభించిన ధర్మాన కృష్ణ దాస్

పోలాకి(మేజర్న్యూస్):మండలంలో వెలుగు కార్యాలయం వద్ద సోమవారం ఎపిఎం రాజారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణ దాస్ పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు ఎంపిపి ప్రతినిధి

ఎంపీటీసీ ప్రతినిధి తూలుగు అశోక్ యువజన నాయకులు ఆర్ త్రినాధరావు సిసిలు రవి గోవిందరావు మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

కళింగాంధ్ర సంస్కృత వేదికకు సంపూర్ణ సహకారం

చౌదరి పురుషోత్తం నాయుడు

శ్రీకాకుళం,డిసెంబర్18(మేజర్న్యూస్):ధర్మాన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన కళింగాంధ్ర సాహిత్య సమాలోచన సభలకు సహకరించి,ఉద్యోగ వర్గాల పరంగా ఇకనుంచి ఉత్తరాంధ్ర బదులుగా

కళింగాంధ్ర సాంస్కృతిక వేదిక నిర్మా ణానికి పూర్తి సహకారం అందిస్తానని ఎన్జీఓ సంఘం రాష్ట్ర సహాధ్యక్షుడు చౌదరి పురుషోత్తం నాయుడు పేర్కొ న్నారు. గులోనా హెూం లైబ్రరీలో జరిగిన ఇష్టాగోష్టి సమావేశంలో, పురుషోత్తం నాయుడుని మెమెంటోతో సత్కరిస్తున్న, ప్రఖ్యాత నాటక రచయిత డాక్టర్ దీర్ఘాసి విజయభాస్కర్, రాష్ట్ర కళింగ వైశ్య కార్పోరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు, పాత్రికేయ ఉద్దండులు డాక్టర్ నల్లి ధర్మారావు, రచయిత స్వామి వివేకానంద జాతీయ అవార్డు గ్రహీత గురుగుబెల్లి లోకనాధం.

ఇంటింటా సంక్షేమం జగనన్నకే సాధ్యం

మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణ దాస్

నరసన్నపేట,డిసెంబర్18(మేజర్న్యూస్):నరసన్నపేట మండలం చిక్కాలవలస సచివాలయం పరిధి మామిడివలస, చిక్కాలవలస , కుద్దాం గ్రామాల్లో సోమ వారం ఉదయం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, నరసన్నపేట శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్, వైయస్సార్సీపి సీఈసీ సభ్యురాలు ధర్మాన పద్మప్రియ ముఖ్యఅతిథులుగా పాల్గొని గడపగడపకు జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, పారదర్శక పాలనతోఇంటింటికి సంక్షేమానందించడం ఇంటింటికి తిరిగి జగనన్న, నాలుగున్నర ఏళ్ల పాలనలో సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, అన్ని వర్గాల ప్రజలను ఆదుకున్న జననేత జగనన్న కు అందరూ సహకరించాలని ప్రచారాన్ని నిర్వహించారు. సంక్షేమ పథకాలు సక్రమంగా



అందుతున్నాయా లేదా అన్న విషయాన్ని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాల బుక్లెట్లను లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామ ప్రజలు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలను పరిశీలించిన నాక్ బృందం

నరసన్నపేట,డిసెంబర్18(మేజర్న్యూస్):నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళా శాలను సోమవారం నాక్ బృందం పరిశీలించింది. ప్రతి ఐదు సంవత్సరాలకు నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడేషన్ కమిటీ కళాశాలలో జరిగే వివిధ రకాల అభివృద్ధి, విద్యార్థులకు అందుతున్న బోధనవిధానాలను, పద్ధతులను, కళాశాల అభివృద్ధి మొదలగు విషయాలపై పరిశీలన నిర్వహిస్తారని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి .లత తెలియజేశారు. కళాశాలలో నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రిన్సిపాల్ నాక్ బృందానికి వివరించారు. కళాశాలలో ప్రయోగశాల, ఎన్ఎస్ఎస్, ఎన్సీసీ,స్పోర్ట్స్ డిపార్ట్మెంట్ లను పరిశీలించిన బృందం సభ్యులు. అనంతరము విద్యార్థుల తల్లిదండ్రులతోను, పూర్వ విద్యార్థులతో ను, ప్రస్తుత విద్యార్థు లతోనూ సమావేశాలు నిర్వహించి సమాచారాన్ని సేకరించారు. ఈ కమిటీకి చైర్మన్ గా డాక్టర్ కృష్ణ శర్మ , కోఆర్డినేటర్ గా డాక్టర్ కృష్ణంరాజు సంగరాజు, మెంబర్ కోఆర్డినేటర్ గా డాక్టర్ ప్రవీణ్ అక్తటీర్ పండిట్,హాజరయ్యారు. ఏపీ సీసీఈ ప్రతినిధిగా డాక్టర్ ఐ విజయబాబు, డాక్టర్ బి ఆర్ ఏ యు ప్రతినిధి ప్రొఫెసర్ ఏ అడ్డయ్య హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ ప్రిన్సిపల్ డాక్టర్ పి. లత, కళాశాలఅధ్యాపకులుపాల్గొన్నారు.

సంతృప్తి స్థాయిలో, సత్వరం పరిష్కారం చూపాలి

జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్

శ్రీకాకుళం,డిసెంబర్18(మేజర్న్యూస్):ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక స్పందనలో వచ్చిన అర్జీలను అలసత్వం లేకుండా నిర్ణీత కాలవ్యవధిలో అర్జీదారుడు సంతృప్తి చెందే స్థాయిలో నాణ్యతతో పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ అధికారులను ఆదేశించారు, అర్జీదారుల సమస్యలను సావదానం గా వింటూ, వివిధ సమస్యల పై వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి పరిష్కా రానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రతి సోమవారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న స్పందన వినతుల స్వీకరణ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఉప కలెక్టర్ జయదేవి, రెవెన్యూ డివిజనల్ అధికారి గణపతి రావు డి. ఆర్.డి. ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ విద్యాసాగర్ అర్జీలు స్వీకరించారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకి చెబుదాం (స్పందన) కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చే అర్జీలను నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలుచేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, రెవెన్యూ, పౌర సరఫరాల సేవలు, నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకం కింద పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, సర్వే, ఉపాధి అవకాశాలు, భూ వివాదాలు తదితరాలకు సంబంధించి మొత్తం 290 అర్జీలు వచ్చాయి.

జాయింట్ కలక్టర్ మాట్లాడతూ అర్జదారునిక ఇచ్చే సమాధానం పూర్తి వివరాలుతో ఉండాలన్నారు. వివిధ శాఖలలో అర్జీలపై ఆరా తీశారు. అందరు విభాగాధిపతులు ప్రజల నుంచి వచ్చే అర్జీలు పట్ల అత్యంత శ్రద్ధ వహించి పరిష్కారం చూపాలన్నారు. జగనన్నకు చెబుదాం వెబ్పైట్ ద్వారా, జగనన్నకు చెబుదాం లో 1902 నంబర్ కు ప్రజలు సమస్య లను తెలియ చేయడం జరుగుతోందన్నారు. ఈ సమస్యలను అన్నింటినీ గడువు లోపు పరిష్కరిం చాలన్నారు. అర్జి పరిష్కారానికి కారణమైన అంశంపై దృష్టి సారించాలన్నారు, వినతుల పరిష్కారంలో ఆలసత్వం చూపిస్తే ఉపేక్షించేది లేదన్నారు.

స్పందన దరఖాస్థుల వివరాలు..

సారవకోట మండలం, ధర్మ లక్ష్మి పురం గ్రామానికి చెందిన జమిని వలస సాయి చరణ్ తేజ్ ,తండ్రి దూరవాసు తన తండ్రి చెడు అలవాట్లకు గురై తన ఫీజు చెల్లించలేదని అందుకు తనకు స్కూల్ లో టి.సి ఇవ్వలేదని నాకు టి. సి ఇప్పించేలా చర్యలు చేపట్టవలసినదిగా కురుతూ దరఖాస్తూ అందజేశారు.బూర్జ మండలం టిడిఆర్ఓ పేటకు చెందిన బండారి రాము ,తండ్రి చిన్నోడు ప్రభుత్వ స్థలం అక్రమనకి గురి అవుతుం దని పరిశీలించ వలసినదిగా చూడవలసినదిగా కోరడమైనది.పొందూరు మండలం ల్, కనిమెట్ట గ్రామానికి చెందిన కూన మల్లేశ్వరరావు, తండ్రి చిన్నక్కన్న, తన సొంత స్థలంలో కాలువ నిర్మాణం చేపడుతున్నారని నిలుపుదల చేయవలసినదిగా కోరుచు దరఖాస్తూ అందజేశారు.గార మండలం రజక వీధికి చెందిన సింగూరు కిరణ్ కుమార్, తండ్రి నరసింహులు తమ వీధిలో కాలువలు సరిలేక వీధి మురికి వాడగా తయారైందని తద్వా రా అందరికీ అనారోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని కాలువ నిర్మించేలా చర్యలు చేపట్టాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.ఈ స్పందన కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్, ప్రత్యేక ఉప కలెక్టర్ పద్మావతి, డి.ఎస్.ఓ వెంకటరమణ, డ్వామా పి.డి చిట్టీ రాజు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

గ్రూప్-1,2 పోస్టులు పెంచాలి..

-ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలి
-వయోపరిమితి 44 ఏళ్లుచేయాలి
-గ్రీవెన్స్ లో విజ్ఞప్తి చేసిన ఏఐవైఎఫ్

నరసన్నపేట,డిసెంబర్18(మేజర్ న్యూస్) రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్ -1,2 ఉద్యోగాల సంఖ్యను పెంచి నియామక నోటిఫికేషన్ ఇవ్వాలని ఆల్ ఇండియా యూత్ ఫఫెడరేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మొజ్జాడ యుగంధర్, జిల్లా

ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాసరావు సోమవారం జిల్లా గ్రీవెన్స్ సెల్ లో జాయింట్ కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక ఏళ్ల నుండి ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ కోసం ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామన్న ప్రభుత్వ ప్రకటనను తాము స్వాగతిస్తున్నామని అయితే అభ్యర్థుల వయోపరిమితి మించిపోతున్నందున ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ లో వయోపరిమితిని 42 సంవత్సరాల నుండి 44 సంవత్సరాలకు పెంచాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ప్రభుత్వ డిగ్రీ మరియు జూనియర్ కళాశాలల లెక్చరర్ పోస్టులకు ఏపీ సెట్ పరీక్షలను వెంటనే నిర్వహించాలని కోరారు. కేవలం ఎన్నికల ప్రచారం కోసం కాకుండా నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి అన్ని ప్రభుత్వశాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీకి చర్యలు తీసుకోవాలని కోరారు. ఆరు సంవత్సరాల నుండి డీఎస్సీ నోటిఫికేషన్ రాలేదని.... ప్రభుత్వ ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి కూడా నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీలో భర్తీ చేస్తున్న అసిస్టెంట్. మరియు అసోసియేట్ ప్రొఫెసర్ నియమామకాలలో అవినీతి అక్రమాలకు తావు లేకుండా రోస్టర్ పద్ధతి ప్రకారం భక్తి కోసం చర్యలు తీసుకోవాలని కోరారు. ఏఐవైఎఫ్ నాయకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

గొండు శంకర్ ఆధ్వర్యంలో ఎంపీ పుట్టినరోజు వేడుకలు

-వెయ్యి మందికి అన్నదానం
-300 మంది మహిళలకు చీరల పంపిణీ

శ్రీకాకుళం,డిసెంబర్18(మేజర్న్యూస్): తెలుగు దేశం పార్టీ యువ నేత శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరపు రామ్మోహన్ నాయుడు జన్మదిన పురస్కరించుకొని శ్రీకాకుళం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు గొండు శంకర్ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. జన్మదిన పురస్కరించుకొని కేకును కట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ, దేశంలోనే అత్యంత శక్తివంతమైన పార్లమెంట్ సభ్యులుగా తెలుగు తేజాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పే గొప్ప నాయకుడు రామ్మోహన్ నాయుడు అని అటువంటి నాయకుని సమక్షంలో పనిచేయడం అటువంటి నాయకుడి జిల్లాకు దొరకడం జిల్లా చేసుకున్న పుణ్యమని అన్నారు. పార్లమెంట్ సభ్యుల్లో దేశంలోనే గొప్ప నాయకుడిగా చిన్న వయసులోనే అందరు మన్న లను పొందుతున్నారని, అటువంటి వ్యక్తి జన్మదినం జరుపుకోవడం మా అదృష్టమని ఇటువంటి నాయకుడు నిండు నూరేళ్లు ప్రజల కోసం సేవ చేయాలని ఆకాంక్షిస్తున్నామని అన్నారు ఈ సందర్భంగా వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమం 300 మంది మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం జరిపారరు ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ అంబటి లక్ష్మి రాజ్యం, మాజీ కౌన్సిలర్ పాండ్రంకి శంకర్ , %చీఖీ% నియోకవర్గం ప్రెసిడెంట్ రెడ్డి శంకర్, ఉత్తరాంధ్ర కళ్యాణ రాం పాస్ అసోసియేషన్ ప్రెసిడెంట్

బుర్రి మధు, మాజీ %ూవీజ% డైరెక్టర్ బోల్ల నాగేంద్ర యాదవ్, మాజీ %ూవీజ% చైర్మన్ ముకళ్ళ శ్రీను, గార మండల పార్టీ అధ్యక్షులు గొండు వెంకట రమణమూర్తి, జిల్లా తెలుగదేశం పార్టీ కోశాధికారి మరియు కస్టర్ ఇంచార్జీ ఇప్పిలీ తిరుమల, శాలిహుండం సర్పంచ్ కొంక్యాన అది నారాయణ, అలికం సర్పంచ్ రంది అప్పలస్వామి, ఎంపిటిసి వాడాడ నాగేశ్వర రావు, భైరి వాని పేట సర్పంచ్ భైరి నరేష్, పాత్రునివలస మాజీ సర్పంచ్ పంచి రెడ్డి అప్పలనాయుడు, మాజీ %ూఎజ% అభివృద్ధి కమిటీ చైర్మన్ మైగాపు ప్రభాకర్, అరసవిల్లి టిడిపి నాయకులు కొయ్యన రామ్మోహన్ రావు, సానివాడ సర్పంచ్ రుప్పా రమణ మూర్తి, మాజి %ూవీజ% డైరెక్టర్ కళ్ళి ఎర్రన్న రెడ్డి, వాడాడ మాజీ సర్పంచ్ శిమ్మ శ్రీను, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కంచు దశరథ, మాజీ ఎంపిటిసి అంబటి వైకుంఠం, మాజీ సర్పంచ్ ఎండు చిన్నారావు, మాజీ ఎంపిటిసి ఎండు అమ్మన్నరావు, పుసరల్ల పాడు వైస్ ప్రెసిడెంట్ అరవల పెద్దబాబు, తూలుగు మాజీ సర్పంచ్ కోయ్యాన జగదీష్, దేవల్ల విస్సూ, మాజీ %ూవీజ% డైరెక్టర్ ముద్దాడ గున్నయ్య, వాకలవలస మాజీ సర్పంచ్ పెడాడ రామారావు, మాజీ ఎంపిటిసి మైలపిల్లి అప్పారావు,రాష్ట్ర శ్రిసయన సంఘం సాధికారిక కమిటి డైరెక్టర్ చింత నిప్పుల రాజేంద్ర, గొండు శ్రీను, తెలుగు యువత కార్యదర్శి గొండు శ్యామ్ సుందర్, భాషా షరీఫ్, మల్ల రమణయ్య, పంద్రం కి దేవ్, తెలుగు యువత కార్యదర్శి కోర్ను సురేష్ భూసి రమేష్, వనుము అశిరి నాయుడు, పట్నాన మహేష్, రావుల గాంధీ, చింతు హిమగిరి, చీపురు రమణ, లొట్టి జగన్, బలగ రమణ, గురుగుబిల్లి కమలనాధం, పొన్నాడ కిషోర్, పొన్నాడ ప్రసాద్, ముఖ్య నాయకులు,అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర భద్రతా ప్రణాళిక రూపొందించాలి

రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా

శ్రీకాకుళం,డిసెంబర్18(మేజర్న్యూస్):రాష్ట్రంలో వచ్చే ఏడాది జరగనున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ముందు.. ఎన్నికల సమయంలో.. ఎన్నికల తరువాత తీసుకోవలసిన జాగ్రత్తలపై సమగ్ర భద్రతా ప్రణాళిక రూపొందించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా

ఆదేశించారు. విజయవాడ రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యాలయం నుంచి సోమవారం సాయంత్రం ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, జాయింట్ కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో మాట్లాడారు. ఈనెల 22, 23 తేదీలలో విజయవాడలో కేంద్ర ఎన్నికల సంఘం సమీక్ష నిర్వహించనున్న నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు సమగ్ర నివేదికలతో హాజరు కావాలని కోరారు. శిక్షణ, పోలింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూం, ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద రాష్ట్ర పోలీసు బలగాల అధికారులతో కలిసి భద్రతా పరమైన అంశాలు, ఏర్పాట్లపై ఎస్పీలు తగు సమగ్ర ప్రణాళికను రూపొందించు కోవాలని సూచించారు. అన్ని ఇతర ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీలతో ఖచ్చితమైన ప్రణాళిక, క్రమమైన సమగ్ర సమీక్షలు నిర్వహించుకుంటే భవిష్యత్తులో జరిగే ఎన్నికలను సజావుగా జరిగేలా చేయవచ్చని పేర్కొన్నారు. గడిచిన రెండు సాధారణ ఎన్నికల్లో మద్యం, నగదు, ఇతర బహుమతుల పంపకాల్లో నమోదైన కేసులను పరిశీలించాలని, వాటి ప్రవాహాన్ని అడ్డుకునే ఖచ్చితమైన ప్రణాళిక సిద్ధం చేయాలని అన్నారు. స్వాధీనం చేసుకునే నగదు, మద్యం, ఇంకా ఓటర్లను ప్రలోభ పెట్టే ఎలాంటివి దొరికినా వెంటనే ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం ముసాయిదా ఓటర్ల జాబితా వెలువడిన నాటి నుంచి ఇప్పటి వరకూ ప్రగతిని అంశాల వారిగా ఆయన అడిగి తెలుసుకున్నారు.సమావేశంలో జిల్లా నుంచి కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్, జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధికతో కలసి మాట్లాడుతూ జిల్లా నుంచి రూపొందించిన సమగ్ర భద్రతా ప్రణాళికను గురించి వివరించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, డీఆర్వో ఎం.గణపతి రావు తదితరులు పాల్గొన్నారు.

జాతి మరచిన జాతి రత్నం గరిమెళ్ళ..

గరిమెళ్ళ పేరిట ప్రత్యేక తపాలా ముద్రిక విడుదల

పోలాకి(మేజర్న్యూస్):'మాకొద్దీ తెల్ల దొరతనం ' అంటూ బ్రిటిష్ వారి గుండెల్లో పాటల తూటా పేల్చిన జాతీయ కవి గరిమెళ్ళ సత్యనారాయణ అని మాజీ ఉప ముఖ్యమంత్రి స్థానిక శాసన సభ్యులు ధర్మాన కృష్ణదాస్ అన్నారు పిరియాగ్రహారంలో గరిమెళ్ళ వర్ధంతి సందర్భంగా భారత ప్రభుత్వ తపాలా శాఖ సౌజన్యంతో గరిమెళ్ళ మెమోరి యల్ ట్రస్ట్ , గరిమెళ్ళ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రత్యేక తపాలా ముద్రిక ను విశాఖ పట్నం రీజియన్ పోస్ట్ మాస్టర్ జనరల్ కల్నల్ వి.రాములు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కృష్ణదాస్ మాట్లాడుతూ నేటి జాతి మరచిపోతున్న జాతిరత్నం గరిమెళ్ళ అని ఆయన అన్నారు. ముందుగా హై స్కూల్ వద్దన గరిమెళ్ళ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన పాటలు నేటికీ తెలుగు వారందరికీ మరుగుతూనే ఉన్నాయని అన్నారు. ఆ పాటలు బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా రాసినందుకు గరిమెళ్ళకు ఒక ఏడాది కఠినకారాగార శిక్ష వేశారన్నారు. గరిమెళ్ళ చాలాసార్లు జైలు శిక్ష అనుభవించారని ఇటువంటి త్యాగాలు మన ప్రాంతానికి చెందిన వారి కావడం

మాస్టర్ జనరల్ మాట్లాడుతూ బావి తరాలు గరిమెళ్ళ సత్యనారాయణ త్యాగం ను గుర్తుంచుకునే విదంగా ' ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ ' లో భాగంగా ప్రత్యేక తపాలా ముద్రిక ను విడుదల చేసినట్లు తెలిపారు. తపాలా పర్యవేక్షణాధికారి పి.శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తి గరిమెళ్ళ అని ఆయన సేవలు కొనియాడారు. గరిమెళ్ళ మెమోరియల్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి బాడాన రాజు మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాకు గరిమెళ్ళ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. గరిమెళ్ళ విజ్ఞాన కేంద్ర అధ్యక్షులు వి.జి.కె.మూర్తి మాట్లాడుతూ గరిమెళ్ళ జయంతి, వర్ధంతులు ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఐ.గణపతిరావు ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రదర్శిం చిన ' మాకొద్దీ తెల్లదొరతనం ' నృత్య రూపకం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో డి.సి.సి.బి. చైర్మన్ కరిమి రాజేశ్వర రావు, ఎంపిపి ప్రతినిధి ముద్దాడ బైరాగి నాయుడు, వైసిపి మండలాధ్యక్షులు కనితి కృష్ణారావు మండల స్థానిక సర్పంచ్ బి నూకరాజు మాజీ సర్పంచ్ కృష్ణారావు యువజన నాయకులు రెంటికోట త్రినాథరావు, తపాలా అధికారులు శ్రావణ్ కుమార్, కమల్ హాసన్, గరిమెళ్ళ కమిటీ సభ్యులు వి.జి.కె.మూర్తి, బాడాన రాజు, కె.శ్రీనివాసరావు, డి.కోటేశ్వర రావు, నెయ్యిల మాధవ రావు, శ్రీనివాసరావు, మూర్తి, ప్రధానోపాధ్యాయులు విశ్వేశ్వర రావు, ప్రిన్సిపాల్ నాగేంద్ర శర్మ ,పెద్ద ఎత్తున సాహితీ అభిమానులు పాల్గొన్నారు.

17 సూర్య
శ్రీకాకుళం

నేడు డయల్ యువర్ డీ.ఎం

శ్రీకాకుళం,డిసెంబర్18(మేజర్న్యూస్):శ్రీకాకుళం 2వ డిపో పరిధిలో ఆర్టీసీ ప్రయాణికుల సమస్యల పరిష్కారం కోసం మంగళ వారం డయల్ యువర్ ఆర్టీసీ డీ.ఎం. కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు శ్రీకాకుళం 2వ డిపో మేనేజర్ కె.ఆర్.యస్.శర్మ, సోమవారం విలేకరులకు చెప్పారు. డిపో పరిధిలోని పాతపట్నం,జలుమూరు,హిరమండలం,కొత్తూరు,యల్.యన్.పేట, సరుబుజ్జిలి,ఆమదాలవలస,ప్రాంతాల ప్రజల రవాణా సమస్యలు, సూచనలను ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకూ 9959225609 కు ఫోన్ చేసి, బస్సు సర్వీసులపై గల సమస్యలు, సూచనలు తెలియచేయాలని విజ్ఞప్తి చేశారు.

కంటి సమస్యతో బాధపడుతున్న అన్నా చెల్లెళ్లకు రూ. రెండు లక్షలు అందజేత

శ్రీకాకుళం,డిసెంబర్18(మేజర్న్యూస్):కోటబొమ్మాళి మండలం లఖందిడ్డి గ్రామానికి చెందిన కూటికుప్పల వెంకటరమణ, అతని సోదరి కూటికుప్పల జ్యోతి ఇరువురు జన్యు సంబంధమైన అరుదైన కోన్రాడ్ డిస్ట్రోఫీ అనే కంటి సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. వీరు తమ వైద్య ఖర్చుల నిమిత్తం నెలకు పదివేల రూపాయలు అవసరం అవుతున్నాయని ఇటీవల పలాస

విన్నవించుకున్నారు. తమకు ప్రతినెలా పెన్షన్ తో పాటు, ఏదైనా అవుట్సోర్సింగ్ ఉద్యోగం కల్పించాలని ముఖ్యమంత్రిని కోరారు. సీఎం ఆదేశాలతో జిల్లా కలెక్టర్ వీరి పరిస్థితి పట్ల సానుకూలంగా స్పందించారు. వీరికి తిరుపతిలో కంటి శస్త్ర చికిత్సకు ఏర్పాట్లు చేసేందుకు కలెక్టర్ లాఠకర్ చెరో రూ. లక్ష చొప్పున ఇద్దరికీ రూ.2 లక్షలు మంజూరు చేశారు. సంబంధిత చెక్ ను కలెక్టర్ కార్యాలయంలో సోమవారం మధ్యాహ్నం ఇరువురికి కలిపి అందజేశారు.

ఘనంగా ఎంపీ రామ్మోహన్ జన్మదిన వేడుకలు

శ్రీకాకుళం,డిసెంబర్18(మేజర్న్యూస్):శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు 36వ జన్మదిన వేడుకలు శ్రీకాకుళం మాజీ శాసన సభ్యురాలు గుండ లక్ష్మీదేవి అధ్యక్షతన ప్రజా సదన్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం 8 గంటల నుండి 9 గంటల వరకు వివిధ దేవాలయాల్లో, మసీదుల్లో, చర్చిలలో పూజా కార్యక్రమాలు,

అనంతరము రిమ్స్ హాస్పటల్ నందు రోగులకు పళ్ళు పంపిణీ, శ్రీకాకుళం పట్టణంలో గల వివిధ అనాధ శరణాలయాల్లో అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ పీరు కట్ల విశ్వ ప్రసాద్, చౌదరి బాబ్జీ, బోయిన గోవిందరాజులు,చిట్టి మోహన్, కొర్ను ప్రతాప్, ముద్దాడ కృష్ణమూర్తి,అరవల రవీంద్ర,పీఎంజే బాబు, మాధవరపు వెంకటేష్, గుండు శంకర్, చిట్టి నాగభూషణ్, కోరాడ హరగోపాల్, జామి భీమ శంకర్, పాండ్రంకి శంకర్, శీర రమణయ్య, మూకల శ్రీను, జివిఆర్ మూర్తి, బడగల వెంకట అప్పారావు,జల్లురాజీవ్, పొట్నూర్ కృష్ణమూర్తి, శ్రీకాకుళం పార్లమెంట్ తెలుగుయువత అధ్యక్షులు మెండ దాసు నాయుడు, తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సుబ్రమణ్య స్వామి షష్టికార్యక్రమంలో పాల్గొన్న కృష్ణ దాస్

పోలాకి మేజర్ న్యూస్ : స్థానిక మబగాంలో సోమవారం సుబ్రహ్మణ్యస్వామి ఆలయ ప్రాంగణంలో సుబ్రహ్మణ్య స్వామి షష్టి సందర్భంగా ధనుంజయ శర్మ ఆధ్వర్యంలో జరిగిన స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణ దాస్ కుటుంబసభ్యులు పాల్గొన్నారు. అర్చకులు

ధనుంజయ శర్మ వారి గోత్రనామాలు చదివి స్వామివారికి క్షరాభిషేకాలు ప్రత్యేక పూజలు జరిపారు. గత మూడు రోజులుగా ఆ గ్రామ పరిసర భక్తులు స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల

చేయి చేయి కలుపుదాం శిష్టకరణ ఓబీసీ సాధిద్దాం

గాజువాక,డిసెంబర్ 18, మెజర్న్యూస్: శిష్టకరణాలు ఐక్యంగా ఉండి ఓబిసి సాదిద్దామని, అతి త్వరలోనే ఓబీసీ సాధన సాధ్యపడుతుందని శిష్టకరణాల ఓబీసీ సాధన కమిటీ కన్వీనర్ ఎన్.గజపతిరావు పేర్కొన్నారు. కూర్మన్నపాలెం శిష్టకరణాల అసోసియేషన్ ఆధ్వర్యంలో దువ్వా డలో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూర్మన్నపాలెం అసోసియేషన్ ఆధ్వర్యంలో విశేష కార్యక్రమాలు చేపడుతుండటం ఎంతో అభినందనీయమని, ఇతర శాఖలకు ఆదర్శనీయమ న్నారు. ముఖ్యంగా విద్యా, వైద్యం, పేదలకు సహాయం చేయటం మంచి కార్యక్ర మాలన్నారు. శిష్టకరణాలు ఐక్యంగా ఉండాలని, తద్వారా సమస్యలు పరిష్కారా నికి వీలు కలుగుతుందన్నారు. ఈ సందర్భంగా వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కూర్మన్నపాలెం అసోసియేషన్ కా ర్యదర్శి డి.సత్యారావు, అధ్యక్షుడు గంగవరం గోపి, వివిధ సంఘాల ప్రతినిధులు మంత్రి శ్యామ్ ప్రసాద్, మంత్రి నరసింహామూర్తి, మంత్రి మోహన్రావు పట్నా యక్, డి.గురునాథం, ఉర్లం ప్రసాద్, శేఖరమంత్రి శ్రీనివాసరావు, పోట్నూరి నాగేంద్ర, దుగ్గివలస దివాకర్, మానాపురం శివాజీ పట్నాయక్, ఎంపీ. జనార్ధన్, కె.తిరుపతిరావు, సత్యారావు, కృష్ణారావు, హరి, రాజేశ్వరరావు, బుచ్చిబాబు, మం త్రి గోపి, మంత్రి శంకర్నారాయణ, మానాపురం శ్రీనివాసపట్నాయక్, డి.కళ్యాణి, శేఖరమంత్రి వరలక్ష్మి పాల్గొన్నారు.

సాయి గణపతి విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ

ఆనందపురం డిసెంబర్ 18 మేజర్ న్యూస్:ఆనందపురం మండలం గిడి జాల లోని సాయి గణపతి పాలిటెక్నిక్ లో ఇనిస్ట్యూట్ అండ్ ఇండస్ట్రీ సెల్ ఆధ్వర్యంలో ఇసుజు కార్ల మానుఫ్యాక్చరింగ్ సంస్థ సోమవారం విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి పై శిక్షణ ఇచ్చారు.ఇసుజు కంపెనీ ప్రెసిడెంట్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ రాజేష్ మెటల్ ఫోర్జ్డ్ కట్ సెక్షన్ ఇంజన్ ను ప్రారంభించి మిషన్ పనితీరుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఉజ్వల భవిష్యత్తు డిప్లమో విద్యార్థులుదని శాస్త్ర సాంకేతిక రంగంలో వీరు కీలకపాత్ర పోషిస్తారని అన్నారు.ఆసక్తి కళ విద్యార్థులకు ఇసుజు కంపెనీ వారు ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఎస్ వేణుగోపాల్, ప్రిన్సిపాల్ డాక్టర్ యల్ మహేశ్వరరావు, డాక్టర్ జి వి ప్రదీప్ వర్మ మరియు పలువురు విభాగతిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

గెద్దపేట గ్రామంలో ఘనంగా వల్లీదేవసేన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కళ్యాణం.

పద్మనాభం, డిసెంబర్18, మేజర్ న్యూస్: మండలంలో గెద్దపేట గ్రామంలో వేంచేసియున్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్ఠి కార్యక్రమంను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారికి ఆలయ అర్చకులు సంతోషకుమార్ శర్మ వైదిక బృందం వేదమంత్రాలతో పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని పూలమాలలతో ఆకర్షణీయంగా అర్చకులు అలంకరించారు.అనంతరం ఆలయ ధర్మకర్త పూర్ణచంద్రరావు దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసారు.తరువాత భక్తులకు స్వామివారి దర్శనం కల్పించారు.అనంతరం వల్లీదేవసేన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాలను పూల పల్లకీలో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అప్పటికే పూలమాలలతో ముస్తాబు చేసిన కళ్యాణ వేదికపై వల్లదేవసేన సుబ్రహ్మణ్యేశ్వరస్వామిలను వేంచేయించారు. దీంతో వేదపండితుల వేదమంత్రాల మద్య కళ్యాణం నిర్వహించారు. స్వామివారి కళ్యాణం విశిష్టతను అర్చకులు వివరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కె.రాంబాబు, మాజీ ఎంపీపీ కె.పద్మ,మజీ మండల టీడీపీ అధ్యక్షుడు కె.నగేషకుమార్,నాయకులు గెద్ద ప్రసాద్, సన్నిబాబు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ముద్ర సంబంధిత టెక్నాలజీ భారీ విస్తరణకు ప్రణాళికలు

విశాఖపట్నం,డిసెంబర్ 18, మేజర్ న్యూస్,: సెంటెనా గ్రూప్ కంపెనీకి చెందిన మెరైన్ ఎక్విప్‌మెంట్ అండ్ మెరైన్ స్పేర్ పార్ట్స్ సప్లయర్ అండ్ సిస్టమ్ ఇంటిగ్రేటర్ మారిట్రానిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (యంఐపియల్), విశాఖపట్నంలో నగరంలో తన భారీ విస్తరణకు ప్రణాళికలు చేపట్టడం ద్వారా భారీ టర్నోవర్ సాధించే దిశగా అడుగులు వేస్తూ నగరంలో తన సముద్ర సంబంధిత టెక్నాలజీ ఆర్డర్లను అనేక రెట్లు పెంచుకోవాలని చూస్తోందని మీడియా ప్రతినిధి తెలిపారు. కంపెనీ ప్రస్తుతం తన ఉత్పత్తులను హిందుస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్‌కు సరఫరా చేస్తోందని భారత రక్షణ దళాల నుండి కూడా ఆర్డర్‌లను చురుకుగా కొనసాగిస్తోందన్నారు ఈ సంస్థ ఇటీవల భారతదేశంలోని ప్రధాన నౌకానిర్మాణం, జనరల్ ఇంజనీరింగ్ కంపెనీ అయిన గోవా షిప్‌యార్డ్ లిమిటెడ్ (జియస్‌యెల్)తో కలిసి మారిటైమ్ నావిగేషన్ అండ్ కమ్యూనికేషన్ సముద్ర టెక్నాలజీ రంగంలో దేశీయ పరిశోధన, అభివృద్ధి ప్రయత్నాలను పెంచడానికి, విస్తృత శ్రేణిని అందిస్తోందని వాణిజ్య, రక్షణ ప్రయోజనాల కోసం సముద్ర ఉత్పత్తులు, ఆవిష్కరణలను సులభతరం చేస్తూనే, ఈ సహకారం భారత ప్రభుత్వం యొక్క 'ఆత్మనిర్భర్ భారత్' చొరవను లక్ష్యంగా చేసుకుందన్నారు ఎడ్జ్ రాడార్ అజ్నా, ఎడ్జ్ ఫాగ్ ఉదక్, ఎడ్జ్ కోనింగ్ సిస్టమ్‌లు మొదలైన వాటితో సహా మారిట్రానిక్స్ ఇండియా దేశీయంగా రూపొందించిన, అభివృద్ధి చేసిన సముద్ర సంబంధిత టెక్నాలజీ ఉత్పత్తులను శ్రేణిని కలిగి ఉందన్నారు విశాఖపట్నం భారతదేశంలోని ప్రధాన నౌకాదళ స్థావరం నౌకానిర్మాణ కేంద్రంగా ఉన్నందున తమకు ముఖ్యమైన మార్కెట్‌అని లోతైన నీటి నౌకాశ్రయం కావడం వల్ల ఇది గొప్ప సామర్థ్యాన్ని అందిస్తుందని రాబోయే సంవత్సరంలో నగరం నుండి తమ టర్నోవర్‌ని రెట్టింపు చేయాలని చూస్తున్నామన్నారు . ప్రస్తుతం రక్షణ దళాలతో ఆర్డర్ల కోసం చర్చలు జరుపుతున్నామని దాదాపు అన్ని మెరైన్ నావిగేషన్ అనలాగ్ రాడార్ స్కానర్‌లను సజావుగా ఏకీకృతం చేయగల సామర్థ్యంపై చాలా గర్వపడుతున్నాము అని మారిట్రానిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ వెంకటేశన్ ఎన్ అన్నారు.

కాలుష్యాన్ని అరికడదాం - ఆరోగ్యంగా జీవిద్దాం

విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి

విశాఖపట్నం డిసెంబర్ 18, మేజర్న్యూస్:ఈ మహా విశాఖ నగరంలో ప్రజలందరూ ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణంలో జీవించాలంటే ప్రతి ఒక్కరు పర్యావరణంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, కాలుష్యానికి స్వస్తి చెప్పాలని విశాఖ నగర ప్రజలకు నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పత్రికా ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. విశాఖ నగరాన్ని కాలుష్య రహితంగా తీర్చిదిద్దేందుకు, నగర పర్యావరణాన్ని కాపాడేందుకు, నగర ప్రజలలో అవగాహనను కల్పించే దిశగా, జివిఎంసి చేపట్టిన "ప్రతి సోమవారం" ప్రజా రవాణాను వినియోగించాలనే కార్యక్రమాన్ని నేను, జీవీఎంసీ యంత్రాంగం క్రమం తప్పకుండా ఆచరిస్తూ, మహా విశాఖ నగరపాలక సంస్థకు ఇతర కార్యక్రమాలకు హాజరు కావడం జరుగుతుందని మేయరు తెలిపారు. ఈ సందర్భంగా ఈరోజు అనగా సోమవారం నాడు ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి వారి వీడియో కాన్ఫరెన్స్ నకు విశాఖ కలెక్టర్ కార్యాలయానికి నగరంలో గల విద్యుత్ ఆటో లో తాను ప్రయాణించడం జరిగిందని ఆమె తెలిపారు. విశాఖ నగర ప్రజలు, వివిధ శాఖలలో పనిచేస్తున్న ప్రభుత్వ- ప్రైవేటు ఉద్యోగులు, వారానికి ఒకరోజు ప్రతి సోమవారం వారి వారి కార్యకలాపాలకు హాజరగుటకు ఆరోగ్య భద్రతా దృష్ట్యా సైకిల్ ద్వారా లేదా ప్రజా రవాణా ద్వారా ప్రయాణించగలరని, విశాఖ నగర అభివృద్ధికి, పర్యావరణ పరిరక్షణకు అందరూ సహకరించాలని మేయర్ పత్రికా ప్రకటన ద్వారా సోమవారం విజ్ఞప్తి చేశారు.

ప్రజల ఫిర్యాదుపై స్పందించిన ఎమ్మెల్యే 'వాసుపల్లి'

చిలకపేటలో పొంగిపొర్లుతున్న మురుగు కాలవలు

దుర్వాసనతో అవస్థలు పడుతున్న స్థానికులు

సంఘటన స్థలం, బాధితుల మొరను వీడియో తీసి

నేరుగా కమిషనర్ కి పంపిన ఎమ్మెల్యే

విశాఖపట్నం,డిసెంబర్ 18, మేజర్న్యూస్:దక్షిణ నియోజకవర్గం 39 వ వార్డు చిలకపేటలో గత పది రోజులుగా మురుకు కాలవలు పొంగి ప్రవహిస్తున్నాయి. ఇంటి ముందటే గెడ్డలో చెత్త చేదారంతో నిండిపోవడంతో భరించలేని దుర్వాసనతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఫిర్యాదు మేరకు ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి స్పందించారు. నేరుగా ఆ ప్రాంతాన్ని పర్యటించి రోడ్లపైనే నిల్వ ఉన్న మురుగు కాలవలను, స్థానికులు మొరపెట్టుకుంటున్న బాధను వీడియో తీసి నేరుగా జీవీఎంసీ కమిషనర్ కు పంపించారు. ఫోన్ ద్వారా మాట్లాడి ఇక్కడి పరిస్థితిని వివరించారు. కనీసం ఇంటి నుండి అడుగు బయటకు వేయని దుస్థితి ఉందని వెల్లడించారు. చిన్నపిల్లలు, వృద్ధులు మరింత ఇబ్బందులు పడుతున్నారని, వ్యాధులు ప్రబలకుండా తక్షణమే ఇక్కడి పరిస్థితిని చక్కదిద్దాలని ఆదేశించారు. పోర్టు గోడ వద్ద అడ్డు వేసి ప్రవహించే కాలువ మూసి వేయడంతో కాలవల్లో నీరు ఇళ్ల వద్ద నిల్వ ఉండిపోయాయన్నారు. ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య కార్మికులు తీస్తున్నప్పటికీ ఇబ్బందులు పడుతూనే ఉన్నారన్నారు. తక్షణమే స్పందించి శాశ్వత పరిష్కారం మార్గం చూపాలని జీవీఎంసీ కమిషనర్ ను ఎమ్మెల్యే వాసుపల్లి

సీఎం జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా 'కాయల' ఆధ్వర్యంలో బాక్సింగ్ పోటీలు

అక్కయ్యపాలెం, డిసెంబర్ 19 మేజర్ న్యూస్ ఈ నెల 21 ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా విశాఖ బీచ్ రోడ్ వైఎంసిఏ హోటల్ ఎదురుగా ప్రతీ సంవత్సరం లానే ఈ సంవత్సరం కూడా ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డ్ చైర్మన్, కె.వి.ఆర్ ఎస్టేట్స్ చైర్మన్, ఆంధ్ర బాక్సింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కాయల వెంకట రెడ్డి నిర్వహిస్తున్న ఆంధ్ర బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాక్సింగ్ పోటీలు ఈ నెల 19,20,21 జరుగుతున్న కారణంగా శరవేగంగా ముస్తాబు చేయడం జరుగుతుంది.

39వ వార్డులో గడప గడపకు వైసీపీ

విశాఖపట్నం, డిసెంబర్ 18, మేజర్న్యూస్ :ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ గారు ఆదేశాల మేరకు వైసిపి మండల పార్టీ అధ్యక్షులు కొల్లి సింహాచలం, జేసీఎస్ ఇంచార్జ్ రవీంద్ర ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 39వ వార్డులో పాదయాత్ర నిర్వహించారు. వార్డు పరిధిలో లక్ష్మి టాకీస్, చిలకపేట, పద్మానగర్, ఉడ్ యార్డ్ స్ట్రీట్ ప్రాంతాల్లో గడప గడపకు వెళ్లి... సమస్యలను తెలుసుకోవడం ద్వారా జగనన్న అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు నల్లబాబు, తిత్తి కృష్ణ, సతీష్, సోము, సీమెన్ శ్రీను, మాధురి, రమణమ్మ, ఆది, విజయ్, ఇబ్రహీం, మామా, కనకమహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నారా లోకేష్ కు వినతి పత్రం అందజేసిన బి.వి.రామ్

విశాఖపట్నం, డిసెంబర్ 18, మేజర్న్యూస్ :రాష్ట్రంలో జరిగిన ఓట్ల కుంభకోణంపై తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ను యువగళం పాదయాత్ర స్టీల్ ప్లాంట్లో సోమవారం మధ్యాహ్నం కలిసి తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ వినతి పత్రం అందజేశారు. ఈనెల 20వ తేదీన విజయనగరం జిల్లా పోలిపల్లిలో నిర్వహించే యువగళం బహిరంగ సభకు ప్రజలు లక్షల సంఖ్యలో తరలి రరావాలని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ పిలుపునిచ్చారు. యువగళం బహిరంగ సభకు తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు కూడా హాజరవుతారన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి లాంటి అరాచక ముఖ్యమంత్రి దేశంలో ఎవరూ లేరన్నారు. ఎన్నికలలో ఓటమి చెందుతామనే భయంతో రాష్ట్రవ్యాప్తంగా 24 లక్షలకు పైచిలుకు ఓట్లను అక్రమంగా తొలగించారని ఆరోపించారు. ఈ పరిస్థితులలో రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలన్న వైయస్ జగన్మోహన్ రెడ్డి గద్దె దిగితేనే సాధ్యం అవుతుంది అన్నారు. ఈ నేపథ్యంలోనే పోలిపల్లి లో జరిగే బహిరంగ సభకు మన ఇంటి కార్యక్రమంలా భావించి ప్రతి ఒక్కరూ రావాలన్నారు. వైయస్ జగన్ ఎన్ని అక్రమాలకు పాల్పడినా రాబోయే రోజులలో తెలుగుదేశం జనసేన కూటమి ఘన విజయం సాధించడం ఖాయమన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సాగిస్తున్న అరాచక పాలనకు వ్యతిరేకంగా యువగళం పాదయాత్రను ప్రారంభించారన్నారు. రాష్ట్రంగా అనేక ప్రాంతాలలో పాదయాత్ర చేసిన లోకేష్ నేటితో ముగిసిన లోకేష్ యువగళం పాదయాత్ర విశాఖ జిల్లాలోని అగనంపూడి వద్ద ముగించిన లోకేష్ పాదయాత్ర మొత్తం 97 నియోజకవర్గాల్లో 226 రోజులపాటు కొనసాగిన పాదయాత్ర అన్ని జిల్లాల్లో లోకేశ్ యువగళం పాదయాత్రకు బ్రహ్మరథం పట్టిన ప్రజలు తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంటు కమిటీ కార్యదర్శి బోడేపూడి దొరబాబు, డాక్టర్ పపూర్ నికుంజ్ , పి.మురళి మోహన్ , బి.శ్రీనివాస్ , ఎమ్.వినోద్, ఎమ్. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

'గ్రేటర్' సభ్యుడి అండతో..66వ వార్డు అక్రమ నిర్మాణాల జోరు!

పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు

గాజువాక ,మేజర్ న్యూస్ జీవీఎంసీ 66వ వార్డు లో అనుమతులేని అక్రమ నిర్మాణాలు ఎక్కడపడితే అక్కడే జోరుగా నిర్మిస్తున్నారు. వార్డ్ కార్పొరేటర్ కనుసనల్లోనే ఈ అనుమతి లేని అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని పలువురు వాపోతున్నారు. వార్డులో ఏ నిర్మాణం జరిగిన కార్పొరేటర్ పేరే వినబడడం విశేషం. ఈ అనుమతులు లేని నిర్మాణాలను వాటిలో కుప్పలు తెప్పలుగా నిర్మిస్తున్నప్పటికీ పట్టణ ప్రణాళిక అధికారులు మాత్రం ఏమీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. గాజువాక హౌస్ కమిటీ లో ఉన్న భవనాలకు అనుమతులు రావు అని తెలియడంతో భవన యజమానులు కార్పొరేటర్ ఆశ్రయించడంతో అనుమతి లేని అక్రమ, కమర్షియల్ నిర్మాణాలు జోరుగా నిర్మిస్తున్నారు. వార్డులోని అమృత హాస్పిటల్ ప్రక్కనున్న బహుళ అంతస్థ నిర్మాణానికి కార్పొరేటర్ అందదండలతోనే నిర్మిస్తున్నట్టు భవన యజమాని బహిరంగనే చెబుతున్నారు. ఈ ఒక్క నిర్మాణమే కాదు వార్డులో ప్రతి నిర్మాణానికి కార్పొరేటర్ అందదండలు పుష్కలంగా ఉన్నాయని వాదన బలంగా వినిపిస్తున్నాయి. జీవీఎంసీ కమిషనర్ సొంతంగా ఏర్పాటు చేసుకున్న ప్రత్యేక బృందానికి ఈ వార్డులో నిర్మిస్తున్న అక్రమ అనుమతి లేని నిర్మాణాలు కనిపించడం లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జీవీఎంసీ కమిషనర్, పట్టణ ప్రణాళిక ఉన్నతాధికారులు, జోనల్ కమిషనర్ ఈ వార్డులో నిర్మిస్తున్న అనుమతి లేని నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సింది పలువురు కోరుతున్నారు

వినియోగదారుల వారోత్సవాలను జయప్రదం చేయండి.

రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య వైస్ చైర్మన్ ఎల్ వీ చలం

మెళియాపుట్టి డిసెంబర్ 18 మేజర్ న్యూస్ఈనెల 18 నుండి 24 వరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న వినియోగదారుల వారోత్సవాలను జయప్రదం చేయాలని రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య చైర్మన్ ఎల్ వి చలం అన్నారు సోమవారం మండలంలోని కరజాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ వెంకట్రావు అధ్యక్షతన వినియోగదారుల చైతన్యం కోసం గోడ పత్రికలను విడుదల చేశారు .ఈ సందర్భంగా ఎల్ వీ చలం మాట్లాడుతూ వినియోగదారులు చైతన్యంగా ఉండాలని అందుకు 2019లో భారత ప్రభుత్వం గతంలో ఉండే లోపాలను సవరిస్తూ కొత్త చట్టం రూపొందించిందని అన్నారు పాఠశాల స్థాయిలో జిల్లా నందు వంద కన్స్యూమర్ క్లబ్బుల ద్వారా విద్యార్థులకు పలు అంశాలపై నెల నెలా క్లబ్ గైడెన్స్ శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు.జాతీయ వినియోగదారులదినోత్సవం సందర్భంగా వ్యాసరచన వక్తృత్వం మరియు క్విజ్ పోటీలు ఉంటాయి అన్నారు. వీటికి పౌరసరఫరాల వినియోగదారుల వ్యవహారాల శాఖ నగదు బహుమతులు అందజేస్తుందని తెలిపారు. అందుకు విద్యార్థులు ను సమాయత్తం చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో వినియోగ దారుల క్ల బ్ గైడ్ ఎల్ వెంకటా చలం టీ గోపాల కృష్ణ సీ హెచ్ ఆదినారాయణ సీ హెచ్ యతి రాజారావు పీ రామారావు యస్ బాలరాజు అర్జునుడు ఎస్ బుడ్డు డీ దీన బందు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

సిఐ రామచంద్రరావు

అనందపురం డిసెంబర్18 మేజర్ న్యూస్: రోడ్డు ప్రమాదాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఆనందపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ రామచంద్రరావు పేర్కొన్నారుసోమవారం ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీఐ మాట్లాడుతూఇటీవల విద్యార్థులు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు ఆటోలో వెళ్ళేటప్పుడు నిబంధనలకు లోబడి ఆటోలో కూర్చోవాలన్నారుముఖ్యంగా డ్రైవర్ సీటు పక్కన విద్యార్థులు కూర్చోరాదన్నారు.పరిమితికి మించిన ఆటోలో ప్రయాణించరాదన్నారు రోడ్డు దాటేటప్పుడు వాహనాలను గమనించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు ఆటోలో ఒంటరిగా ప్రయాణించరాదన్నారుఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

కాలుష్య రహిత విశాఖే మన లక్ష్యం

- జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ

విశాఖపట్నం డిసెంబర్ 18: మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కాలుష్య రహిరంగా విశాఖను తీర్చిదిద్దేందుకు ఎకో-వైజాగ్ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా ఎకో-జీరో పొల్యూషన్ నేపద్యంలో అనేక కార్యక్రమాలు చేపడుతూ, ప్రతి ఒక్కరు వారంలో సోమవారం నాడు తప్పకుండ ప్రజా రవాణాను వినియోగించాలనే జివిఎంసి పిలుపుకు తాను సైతం అంటూ సోమవారం నాడు జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ జివిఎంసి ప్రధాన కార్యాలయానికి సైకిల్ పై విధులకు హాజరు అయ్యి పలువురికి స్ఫూర్తిని కలిగించారు. ఈ సందర్భంలో కమీషనర్ మాట్లాడుతూ నగరంలో రోజు రోజుకి పెరుగుతున్న కాలుష్యం దృష్ట్యా, నగర పర్యావరణ పరిరక్షణ దిశగా ఆహ్లాదకరమైన వాతావరణంలో నగర ప్రజలు జీవించాలనే దృఢ సంకల్పముతో నగరములో కాలుష్యాన్ని అరికట్టేందుకు జివిఎంసి అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. అందులో భాగంగా ప్రతి సోమవారము విధులకు, ఇతర కార్యకలాపాలకు హాజరు అయ్యే ప్రభుత్వ, ప్రైవేటు సంస్థ ఉద్యోగులు ప్రజలు తమ వంతు బాధ్యతగా సైకిళు ళను గాని, ప్రజా రవాణాను గాని వినియోగిస్తూ కాలుష్య రహిత విశాఖే లక్ష్యంగా అందరూ సహకరించాలని కమీషనర్ విజ్ఞప్తి చేశారు.

దక్షిణ భారత దేశ విజ్ఞాన శాస్త్ర సైన్స్ ఎగ్జిబిషన్

మెళియాపుట్టి డిసెంబర్ 18 మేజర్ న్యూస్ :దక్షిణ భారతదేశ విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన కార్యక్రమంలో భాగంగా సోమవారం చాపర ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ ఎగ్జిబిషన్ కి 14 ఉన్నత పాఠశాలల నుండి వ్యక్తిగత, సామూహిక, ఉపాధ్యాయ ప్రాజెక్టులు మొత్తం 70 ప్రాజెక్టులు ప్రదర్శించారు. వ్యక్తిగత ప్రాజెక్టులో భాగంగా చేపల ఉన్నత పాఠశాలకు చెందిన ఆర్ యశస్వినికి ప్రథమ బహుమతి లభించగా గొప్పిలి ఉన్నత పాఠశాలకు చెందిన కే ప్రశాంత్ కి ద్వితీయ బహుమతి లభించింది. సామూహిక ప్రాజెక్టులో భాగంగా చాపర పాఠశాలకు ప్రథమ బహుమతి జాడుపల్లి పాఠశాలకు ద్వితీయ బహుమతి లభించింది. ఉపాధ్యాయ ప్రాజెక్టులో భాగంగా పెద్ద పద్మపురం సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఎం నిరంజన్ కి ప్రథమ బహుమతి లభించింది. గెలుపొందిన ఉపాధ్యాయులు విద్యార్థులకు టెక్కలి డిప్యూటీ డిఈఓ గార పగడాలమ్మ చేతుల మీదుగా బహుమతిలో అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు ఎస్ దేవేందర్ రావు, ఎం పద్మనాభరావు మెళియాపుట్టి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ వైకుంఠరావు స్థానిక ఇంచార్జ్ హెచ్ఎం టి సుధారాణి తో పాటు పలు పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

21న జరిగే రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలి

గొలుగొండ, డిసెంబర్ 18, మెజర్‌న్యూస్: ఈ నెల 21న ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసే మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెల భాస్కర్ నాయుడు, జెడ్పీటీసీ గిరిబాబు, ఎంపిపి గజ్జలపు మణికుమారి కోరారు. సోమవారం రక్తదాన శిబిరం పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈ రక్తదాన శిబిరం జరుగుతుందని, కావున మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున ఈ శిబిరంలో పాల్గని రక్తదానం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు లోచల సుజాత, మండల పార్టీ అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ, మండల యూత్ అధ్యక్షులు మాకిరెడ్డి రామకృష్ణనాయుడు, నాయకులు పాల్గన్నారు.

ఎఫ్ఆర్ఓఎ ప్రెసిడెంట్‌గా శ్రీనివాసరావు

అరకులోయ, డిసెంబర్ 18, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (ఏపీ ఎఫ్ ఆర్ ఓ ఏ) విశాఖపట్నం సర్కిల్ ప్రెసిడెంట్ గా పి.శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రేటర్ విశాఖపట్టణంలోని అరణ్య భవన్ లో ఈనెల 17వ తేదీ ఆదివారం నిర్వహించిన ఎన్నికలలో అటవీ శాఖ అరకులోయ టి రేంజి అధికారి పి. శ్రీనివాసరావును ప్రెసిడెంట్ గా ఎన్నుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్స్ అసోసియేషన్ విశాఖ సర్కిల్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన ఆయన బాధ్యతలు స్వీకరించారు. సహచర ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్స్ సమక్షంలో పదవీ బాధ్యతలు చేపట్టిన ఆయనను అటవీశాఖ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు అభినందించారు. ఈ సందర్భంగా ఎఫ్ ఆర్ ఓ ఎ విశాఖ సర్కిల్ నూతన ప్రెసిడెం ట్ పి.శ్రీనివాసరావు విలేకరులతో సోమవారం మాట్లాడుతూ ఫారెస్ట్ రేంజ్ ఆఫీస ర్స్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ నేపథ్యంలో తనకు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్స్ సహకరించాలని ఆయన కోరారు. శాఖ పరంగా ఎదురైన సమస్యలను వెనువెంటనే తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి మార్గం అన్వేషించవచ్చని పి. శ్రీనివాసరావు తెలిపారు.

అంగరంగ వైభవంగా సుబ్రహ్మణ్య స్వామి షష్టి మహోత్సవం



నర్సీపట్నం, డిసెంబర్ 18, మెజర్‌న్యూస్: నర్సీపట్నం ముస్సిపాలిటిలో శ్రీశ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్య స్వామి దేవాలయంలో సుబ్రహ్మణ్య సా&ఓవమి షష్టి సందర్భంగా సోమవారం తెల్లవారుజాము నుంచి స్వామివారికి అభిషేకాలు పూజలు చేసుకునేందుకు భక్తులు బారులు తీరారు. అలాగే మధ్యాహ్నం భారీ అన్నదాన కార్యక్రమానికి భక్తులు పోటెత్తారు. ఈ అన్నదాన కార్యక్రమానికి దాదాపు 6500 మంది హాజరయ్యారు. ఆలయ ప్రధాన పూజారి శేఖర్‌స్వామి మాట్లాడుతూ సుబ్రహ్మణ్యస్వామి షష్టి సందర్భంగా మూడు రోజుటపాటు ఆ స్వామివారికి రాహు కేతు పూజలు హెూమం పాలతో క్షీరాభిషేకం సుబ్రహ్మణ్యస్వామి కల్యాణం నిర్వహించారు. ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. భక్తులు తమ సహాయ సహకారాలతో ఈ కార్యక్రమం ప్రతి ఏడాది ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో ఆలయ పూజారి మణికంఠ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

భూ సర్వే ను సద్వినియోగం చేసుకోండి

తాసిల్దార్ పి.సరోజినీ



మళయాపుట్ట, డిసెంబర్ 18, మెజర్‌న్యూస: భూ సర్వ ను సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ పి.సరోజినీ అన్నారు. మండలంలోని పెద్ద లక్ష్మీపురం గ్రామంలో శాశ్వత భూహక్కు భూ సర్వేను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం సమగ్ర భూ సర్వే అవకాసం కల్పించిందని దీనివల్ల రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. దీనివల్ల గతంలో సాగు చేసి సాగు పత్రాలు లేని వారికి ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి బై పోతు ఉదయ్ కుమార్ గంగరాజుపురం సర్పంచ్ ప్రతినిధి శంకర్రావు వీఆర్వో అన్నాజీరావు పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ పలువురు రైతులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్డీవో కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు ధర్నా

నర్సీపట్నం, డిసెంబర్ 18, మెజర్‌న్యూస్: అంగన్‌వాడీల సమ్మె ఏడో రోజుకు చేరుకుంది. సోమవారం ఆర్డీవో కార్యాలయం పెద్దఎత్తున అంగన్‌వాడీలు ధర్నా నిర్వహించారు. వారికి మద్దతుగా సీఐటీయు పాల్గొంది. ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యమం ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.కోటేశ్వరరావు హెచ్చరించారు. నర్సీపట్నంలో ఎల్‌ఐసీ కార్యాలయం నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు నినాదాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం ఎదుట బైటాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికలలో అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలు మరచి సమ్మెలో వున్న వారిని బెదిరించి భయభ్రాంతులకు గురిచేసి సమ్మెను విచ్ఛిన్నం చేసేందుకు కుట్ర చేస్తుందన్నారు. అంగన్‌వాడీల కొంతమ్మ కోరికలు కోరడం లేదు, కనీస వేతనాలు గ్రాడ్యూటీ అమలు చేయాలంటున్నారు. అలాగే ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు మాట్లాడుతూ పేద ప్రజలకు సేవలందిస్తున్న అంగన్‌వాడీలను వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు నోటికి వచ్చినట్టు మాట్లాడుతున్నారన్నారు. నోరు అదుపులో పెట్టుకోకపోతే తగిన బుద్ధి చెబుతామన్నారు. ఒకసారి ఎమ్మెల్యే, ఎంపీ అయితే జీవితాంతం 50వేల పింఛను పొందుతున్నారు. కానీ 50ఏళ్ల సేవలందిస్తున్న అంగన్‌వాడీల పై జగన్ కక్షసాధింపు చర్యలు మానకోవాలన్నారు. అంగన్‌వాడీ వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు దుర్గారాణి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మీశాల సుబ్బన్న, నాన్ షెడ్యూల్ గిరిజన సంఘం జిల్లా నాయకులు గోవింద్ తదితరలు మాట్లాడారు. కార్యక్రమంలో సామ్రాజ్యం, మహాలక్ష్మీ, బ్రమరాంబ, మంగ, పద్మజ, కృష్ణవేణి, సీఐటీయు జిల్లా కార్యదర్శి రాజు, నర్సీపట్నం మండల కన్వీనర్ ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

"స్పందన" ఫిర్యాదుదారులకు తక్షణ న్యాయం చేయాలి

- విజయనగరం జిల్లా అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్

విజయనగరం క్రైమ్, డిసెంబర్ 18, మెజర్‌న్యూస: విజయనగరం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు 'స్పందన' కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ శ్రీమతి ఎం. దీపిక గారి ఆదేశాలతో అదనపు ఎస్పీ శ్రీమతి అస్మా ఫర్హీన్ గారు డిసెంబరు 18, సోమవారం నాడు నిర్వహించారు. ప్రజల నుండి జిల్లా ఎస్పీ ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో ఫోనులో మాట్లాడి, ఫిర్యాదుదారుల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని, ఫిర్యాదుదారులకు చట్ట పరిధిలో న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. "స్పందన" కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీగారు 34 ఫిర్యాదులను స్వీకరించి, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. 'స్పందన'లో స్వీకరించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, విచారణ చేపట్టి, 7 దినాల్లో ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను జిల్లా పోలీసు కార్యాలయానికి పంపాలని అధికారులను అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దిశ డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, డిసిఆర్బీ ఎస్ఐలు వాసుదేవ్ , ఇతర పోలీస్సు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మండల కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్

జలుమూరు, డిసెంబర్ 18, మెజర్‌న్యూస: జలుమూరు మండలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మెడికల్, రెవెన్యూ, మండల కార్యాలయం, సచివాలయం కార్యాలయం లో అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ జరిగింది రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిగారు మాట్లాడుతూ, ప్రతి పేదవాడికి ఆరోగ్యశ్రీ ద్వారా ముందుగా 5లక్షలు వచ్చేవి కాని ప్రతి పేదవాడిని దృష్టిలో పెట్టుకొని దాన్ని కాస్త 25లక్షలు చేస్తున్నట్టు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిగారు తెలియజేయడం జరిగింది అలాగే అవసరం అయితే డోర్ డెలివరీ చెయ్యాలి, ఏఎన్ఎం, ఆశా వర్కర్స్ కలుపుకోవాలి, మన స్టేట్ లో కాకుండా హైదరాబాద్, చెన్నై, ఒడిశా, బెంగళూరు, స్టేట్ లో కూడా ఆరోగ్యశ్రీ ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు ఉపయోగించుకోవచ్చు అని చెప్పారు, ఏ పేదవాడు ఆరోగ్యం విషయం కష్టం కలగకుండా ఈ నిర్ణయం తీసుకునట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిగారు, ఈ కార్యక్రమని ఎంపీపీ వాన గోపి,వైస్ ఎంపీపీ, తంగి మురళి కృష్ణ,ఎంపీడీఓ సూపెరడెంట్ దామోదర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గురునాథ్, జనరల్ సర్జన్ డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ పి సుజాత, డాక్టర్ ప్రసన్న లక్ష్మి, ఈఓ బి ఎమ్ నాయుడు, సోమేశ్వరరావు, హెచ్ ఎస్ చిన్నరాజులు,ఎం ఎల్ హెచ్ పి లు పాల్గొన్నారు.

మూడు చోరీ కేసుల్లో పాత నేరస్తుడు అరెస్ట్

-వన్ టౌన్ సిఐ బి.వెంకటరావు

విజయనగరం క్రైమ్, డిసెంబర్ 18, మెజర్‌న్యూస: విజయనగరం పట్టణంలో మూడు చోరీలకు పాల్పడిన పాత నేరస్తుడు అయిన ద్వారపూడి గ్రామానికి చెందిన బెల్లాన బాలరాజు (24 సం.లు) అనే వ్యక్తిని అరెస్టు చేసి, రిమాండుకు తరలించినట్లు గా వన్ టౌన్ సిఐ బి.వెంకటరావు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా సిఐ బి వెంకటరావు మాట్లాడుతూ – ద్వారపూడి గ్రామానికి చెందిన బెల్లాన బాలరాజు చెడు వ్యసనాలకు అలవాటుపడి దొంగతనాలకు పాల్పడుతూ ఉంటాడన్నారు. విజయనగరం పట్టణంలోని కే.ఎల్.పురం రాధాకృష్ణ మందిరం లోను, గొకపేట పైడితల్లి అమ్మవారి గుడిలోను, కే.ఎల్.పురం యాతపేట లోని ఒక ఇంటిలోను దొంగతనాలకు పాల్పడి నారన్నారు. కె.ఎల్.పురం కోవెలలో దొంగతనం పాల్పడినట్లుగా సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి నిందితుడిని గుర్తించి, అదుపులోకి తీసుకొని, విచారణ చెయ్యగా, మూడు చోరీలకు పాల్పడినట్లు గా అంగీకరించాడని తెలిపారు. నిందితుడి వద్ద నుండి రూ.3,500/– ల నగదు, పావు తులం బంగారం, 15 తులాల వెండి వస్తువులను మూడు కేసుల్లో రికవరీ చేశామని సిఐ తెలిపారు. ఈ కేసుల్లో ఎస్ఐ గోపాలరావు, హెచ్.సి. ఎం.అచ్చిరాజు, శ్రీను, శివ, శంకర్, గౌరీ శంకర్ చురుకుగా పని చేశారని, వారిని సిఐ బి వెంకటరావు అభినందించారు.

మునగపాక అయ్యప్ప స్వామి ఆలయంలో ముగిసిన బిక్ష కార్యక్రమం

మునగపాక, డిసెంబర్ 18, మెజర్‌న్యూస: మునగపాక అయ్యప్ప స్వామి వారి దేవాలయం వద్ద గడిచిన 55 రోజుల నుండి నిరంతరం కొనసాగుతున్నటువంటి మాల ధారణలో ఉన్న అయ్యప్ప స్వాముల బిక్ష కార్యక్రమం సోమవారం తో ముగింపు పలకడం జరిగినది. ఈ సందర్భంగా భిక్ష ఏర్పాటులో సహాయ సహకారాలు అందించినటువంటి దాడి పోలీసు, జల్లేపల్లి వెంకట గౌరీ కృష్ణారావు, వేగి వేరు నాయుడు, పద్మ లను, దేవాలయపురోహితులు దినేష్ ని సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ చైర్మన్ వేగి లక్ష్మణరావు కార్యదర్శి సబారు సత్యనారాయణ ,కోశాధికారి ముల్లేటి సత్యనారాయణ, గురుస్వామి సూరిశెట్టి రాము, ఎంపీపీ మళ్ల జయలక్ష్మి ,కమిటీ సభ్యులు ఆడారి గణపతి అచ్చయ్య నాయుడు ,మునగపాక పిఎసిఎస్ పర్సన్ ఇన్చార్జి కోనపల్లి రామ మోహన్ రావు, విశ్రాంత ఉద్యోగి ఆడారి సన్యాసిరావు, కుంది సూర్యనారాయణ, గ్రామ పెద్దలు కాంద్రేగుల జగ్గారావు, కాంద్రేగుల పరదేశి రావు, పెంటకోట పార్థసారథి ,మాజీ ఎంపీపీ మొల్లేటి సరళ, కొయిలాడ వెంకటి , మద్దాల వీరు నాయుడు,పిన్నమరాజు రవిరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జలకలింగుపురం గ్రామంలో ఎంపీ జన్మదిన వేడుకలు

మళయాపుట్ట, డిసెంబర్ 18, మెజర్‌న్యూస: మళయాపుట్ట మండలంలోని జలకలింగుపురం గ్రామంలో ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. స్థానిక సర్పంచ్ రవ్వల అనురాధ గణపతి రావు ఆధ్వర్యంలో ఎంపీ జన్మదిన వేడుకలు నిర్వహించి కేకును కట్ చేశారు. అలాగే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సర్పంచ్ ప్రతినిధి మాట్లాడుతూ దేశంలోనే అత్యంత శక్తివంతమైన పార్లమెంట్ సభ్యులుగా తెలుగు తేజాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పే గొప్ప నాయకుడు రామ్మోహన్ నాయుడు అని అటువంటి నాయకుడిని సమక్షంలో పనిచేయడం మన అదృష్టం అని కొనియాడారు. పార్లమెంట్ సభ్యుల్లో దేశంలోనే గొప్ప నాయకుడిగా చిన్న వయసులోనే అందరి మన్ననలను పొందుతున్నారన్నారు. ప్రజా సమస్యలను తన వాణితో గల్లీ నుండి ఢిల్లీ వరకు వివరించి పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు భాస్కర్ గౌడ, మండల ప్రధాన కార్యదర్శి ఉర్లాన వసంత్ మండల జనసేన నాయకులు దుక్క బాలరాజు, రవ్వల దుర్గారావు, సౌందర్య, తైటినాయుడు, ఆనందరావు, శంకర్, అప్పారావు పలువురు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

బీసీ హాస్టల్ కి డబ్బాల వితరణ

విజయనగరం టౌన్, డిసెంబర్ 18, మెజర్‌న్యూస: విజయనగరం నియోజకవర్గంలో దాసన్నపేట లో ఉన్నటువంటి బీసీహాస్టల్లో ఫుడ్ వేసుకోవడం కోసం చెత్త డబ్బాలు లేవని చెప్పగా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గొలగాన రమేష్ యాదవ్ రెండు చెత్త డబ్బాలు సోమవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ హాస్టళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు.

బి.జె.పికి గద్దె రాజీనామా

-నాయకులు అభిమానుల నిర్ణయం మేరకే త్వరలో భవిష్యత్ కార్యాచరణ

-మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత గద్దె బాబూరావు

విజయనగరం బ్యూరో, డిసెంబర్ 18, మెజర్‌న్యూస: సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే గద్దె బాబురావు బిజెపి పార్టీ కి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. సోమవారం విజయనగరం పట్టణంలోని ఓ హెూటల్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేను నిజాయతీగా రాజకీయాలు చేసానన్నారు. చీపురుపల్లి ప్రజలు నన్ను ఆదరించి రెండు సార్లు ఎమ్మెల్యే, ఒకసారి ఎమ్మెల్సీ చేశారన్నారు. టీడీపీ వల్లే ఈ రోజు స్థాయిలో ఉన్నానని తెలిపారు. ఎన్.టి.ఆర్, చంద్రబాబు దయవల్లే పదవులు చేయగలిగానన్నారు. ఆనుకోని కారణాలు వల్ల టీడీపీ విడి బిజెపి కి వచ్చానని తెలిపారు. బీజేపీ కి వచ్చిన మూడు ఏళ్ళు లో పార్టీకి నిర్ణయలు కి కట్టుబడి పనిచేశానన్నారు. పార్టీకి విధేయుడిగా అన్ని పనులు చేశానన్నారు నా వ్యక్తిగత సమస్యలు వల్ల బిజెపి కి రాజీనామా చేస్తున్నారన్నారు. నేను బీజేపీలో ఎటువంటి తప్పు చేయకుండా పనిచేశానని తెలిపారు. టీడీపీ నుండి బయటకు వచ్చిన నేను ఏ పార్టీని విమర్శించింది లేదన్నారు.ల నా పోరాట పటిమా బీజేపీ లో చాలామందికి నచ్చేలేదు అనే విషయం అర్థం అవుతుందన్నారు. ఈ జిల్లాలో బిసి లుకి ప్రాధాన్యత ఇవ్వాలి అని బీజేపీ పార్టీని అడిగానన్నారు. చీపురుపల్లి నియోజకవర్గం లో లక్ష ఓట్లు పైగా ఉన్న బీసీలు నన్ను కూడా వాళ్లలో ఒకడిగా చూస్తున్నారన్నారు. చీపురుపల్లి ప్రజలు రుణం తీర్చుకొలేనిదన్నారు. వచ్చే జన్మ అంటూ ఉంటే చీపురుపల్లి లోనే పుట్టి మళ్ళీ వాళ్ళ రుణం తీర్చుకోవాలి అనేదే నా కోరిక అని తెలిపారు. నా ప్రజలు, నాయకులను అడిగి రాజీనామా నిర్ణయం చేశానన్నారు.ఏ పార్టీలో చేరాలి అనే నిర్ణయం మా కార్యకర్తలు, నాయకులను అడిగి తీసుకుంటాన్నారు.

ఎంవిజిఆర్ సివిల్ డిపార్ట్‌మెంట్‌లో ఏ.ఐ.సి.టీ.ఈ స్పాన్సర్ చేయబడిన 6 రోజుల అటల్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్

విజయనగరం టౌన్, డిసెంబర్ 18, మెజర్‌న్యూస:

విజయనగరం, ఎం.వి.జి.ఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాలేజీ, సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో ప్రస్తుత పద్ధతులు, భవిష్యత్తు ట్రెండ్‌లపై ఏ.ఐ.సి.టీ.ఈ స్పాన్సర్‌తో అటల్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను ఆరు రోజుల పాటు నిర్వహిస్తోంది. సోమవారం జరిగిన ఈ అటల్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంను ప్రారంభోత్సవ కార్యక్రమంలో హైదరాబాద్ ఐ.ఐ.టి ప్రొఫెసర్ డాక్టర్ కె.వి.ఎల్ సుబ్రహ్మణ్యం ప్రసంగించారు. భారతదేశ ఆర్థిక వృద్ధిని నావిగేట్ చేయడంలో, "నిర్మాణంలో స్థిరత్వం, నికర-జీరో పరిగణనలు" అనే అంశం చాలా కీలకమైనదని వివరించారు. ఈ సంభాషణ ఆర్థిక పురోగతి, పర్యావరణ సారథ్యం మధ్య సహజీవనాన్ని గుర్తిస్తూ పర్యావరణ అనుకూల నిర్మాణ సాంకేతికతల వైపు పరివర్తనాత్మక మార్పును కోరింది. కార్బన్ న్యూట్రాలిటీకి ప్రాధాన్యత ఇవ్వడం, నిర్మాణ సామగ్రిలో మూర్తీభవించిన శక్తిని తగ్గించడం పర్యావరణ ఆవశ్యకత మాత్రమే కాకుండా ఆర్థిక స్థితిస్థాపకత కోసం ఒక వ్యూహాత్మక చర్యగా మారుతుందని చెప్పారు. ఈ ప్రారంభ చర్చ వినూత్న, సహకార మరియు స్థిరమైన అభ్యాసాలకు నిబద్ధతను సూచిస్తుంది, భారతదేశం యొక్క శ్రేయస్సు బాధ్యతాయుతమైన అభివృద్ధి, పర్యావరణ సమతుల్యతతో ముడిపడి ఉన్న భవిష్యత్తును నొక్కి చెబుతుందని పేర్కొన్నారు. ప్రొఫెసర్ బ్రజేష్ దూబే, ఐ.ఐ.టి ఖరగ్‌పూర్ ప్రొఫెసర్ మొహమ్మద్, ఐ.ఐ.టి బాంబేబీ ప్రొఫెసర్ ఎస్ శంకర్, వరంగల్‌బీ ప్రొఫెసర్ సూర్య ప్రకాష్, ఐ.ఐ.టి హైదరాబాద్‌బీ దాసం కిషోర్ కుమార్, చెన్నై, కూడా ఈ 6-రోజుల కార్యక్రమంలో ఉపన్యాసాలు ఇవ్వడానికి ఆహ్వానించబడ్డారు. సెంట్రల్ పాలిటెక్నిక్ కాలేజ్ త్రివేంద్రం, మెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ (నాసిక్)బీ (టెక్కలి)బీ డైట్ (అనకాపల్లి)బీ వి.ఆర్. సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల (గుంటూరు)బీ విజ్ఞాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (వీఎస్‌కేపీ) నుండి సుమారు 30 మంది ఫ్యాకల్టీ పార్టిసిపెంట్స్, రీసెర్చ్ స్కాలర్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రొఫెసర్ శేఖర్, వైస్ ప్రిన్సిపాల్– ఎం.వి.జి.ఆర్‌బీ ప్రొఫెసర్ పి.మార్కండేయ రా జు, కోఆర్డినేటర్‌బీ డా.మురళీ సాగర్ వర్మ సాగి, కన్వీనర్ మురళి,ఈ కార్యక్రమం లో సివిల్ ఇంజినీరింగ్ అధ్యాపకులు, పీజీ విద్యార్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అజ్మీర్ షరీఫ్ దర్గాను సందర్శించిన ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ



బుచ్చయ్యపేట, డిసెంబర్ 18, మెజర్‌న్యూస: రాజస్థాన్ లోని అజ్మీర్ షరీఫ్ లో గల ఖ్వాజా మొహియుద్దీన్ చిస్తీ దర్గాను ఎపి ప్రభుత్వ విప్, చోడవరం ఎం ఎల్ ఏ కరణం ధర్మశ్రీ సందర్శించారు. ఆయనకు దర్గా పెద్దలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మొహియుద్దీన్ చిస్తీ దర్గాకు కరణం ధర్మశ్రీ చాదర్ ను, పూలను సమర్పించి, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ రాష్ట్రం అన్ని రంగాల్లో సుభిక్షంగా ఉండాలని బాబా ను ప్రార్థించినట్లు తెలిపారు. మైనార్టీల సంక్షేమానికి సీఎం వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి చేస్తున్న కృషిని కొనియాడారు. లౌకికత్వానికి ఖ్వాజా మొహియుద్దీన్ చిస్తీ దర్గా ప్రతీకగా నిలుస్తోందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి 175 స్థానాలలో సంపూర్ణ విజయం ప్రసాదించి, సీఎం వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ని ఆంధ్ర రాష్ట్రానికి మరల సి ఎం ని చేయాలని బాబా వారిని కోరుకున్నట్లు చెప్పారు. చోడవరం నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందే విధంగా బాబా వారిని ప్రార్థించినట్లు తెలిపారు. 2024 లో వై యస్ జగన్మోహన్ రెడ్డి ఆంధ్ర రాష్ట్రానికి మరల సిఎం అయినా అనంతరం ఖ్వాజా మొహియుద్దీన్ చిస్తీ దర్గాను సందర్శించి చాదర్ ను సమర్పిస్తానని కరణం ధర్మశ్రీ చెప్పారు.

ఆర్డీవో కార్యాలయాన్ని దిగ్బంధించిన అంగన్వాడీలు

విజయనగరం కలెక్టరేట్, డిసెంబర్ 18, మెజర్‌న్యూస: అంగన్వాడీల 7వ రోజు సమ్మె రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా విజయనగరం కలెక్టరేట్ నుండి ప్రదర్శనగా వెళ్లి ఆర్డిఓ కార్యాలయాన్ని దిగ్బంధించారు. ఆర్డీవో రావాలని, సెంటర్ల తాళాలు బద్దలు కొట్టిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, కేసులు నమోదు చేయాలని పెద్ద ఎత్తున నినదించారు. ఎప్పటికీ ఆర్డిఓ రాకపోవడంతో గేట్లు నెట్టి ముట్టడించారు. పోలీసులు జోక్యం చేసుకొని ఆర్డిఓ ని రప్పించడంతో వినతి పత్రం ఇచ్చి ధర్నా విరమించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి పైడ్రాజు, ఎస్ అనసూయ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ కన్నా అదనంగా జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి, జీతంలో సగం పెన్షన్ అమలు చేయాలని, సంక్షేమ పథకాలు కొనసాగించాలని, ఐసిడిఎస్ కు బడ్జెట్ పెంచాలని, నాణ్యమైన సరుకులు పంపిణీ చేయాలని, మెనూ చార్జీలు పెంచాలని, 2021 నుంచి బకాయి పడ్డ టిఎడిఎ లను చెల్లించాలని పోరాడుతున్నామని, మా ఈ సమస్యలు పరిష్కరించి సమ్మెను విరమింప చేయా లని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని, సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్ని స్తే సహించేది లేదని హెచ్చరించారు. అనంతరం ఆర్డీవోకి వినతిపత్రం ఇచ్చి సెంటర్లు తాళాల బద్దలు కొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని, కేసులు నమోదు చేయాలని కోరారు .కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి సుధారాణి, యూఎస్ రవికుమార్, నగర కార్యదర్శి బి రమణ, నగర ఉపాధ్యక్షులు రెడ్డి శంకర్రావు, ఏఐటీయూసీ నాయకులు మాణిక్యం, డేగల అప్పలరాజు, పురం అప్పారావు, విజయనగరం, భోగాపురం, వియ్యం పేట, ఎస్ కోట ప్రాజెక్ట్ నాయకులు కృష్ణమ్మ, శ్యామల, వెంకటలక్ష్మి ,తులసి,రీ సు బుజ్జి, సరస్వతి, గంద్రేటి సత్య, ,అధిక సంఖ్